మెదక్ | సంగారెడ్డి | సిద్దిపేట
వార్త

## సంగమేశ్వరుడికి భక్తుల కానుక రూ.38లక్షలు



హుండీని లెక్కిస్తున్న దృశ్యం

**ఝరాసంగం, డిసెంబరు 28, ప్రభాతవార్త:** ఝరాసంగంలో పార్వతీ దేవి సమేతంగా కొలువుడి భక్తులచే నిత్యపూజలందుకుంటున్న కేతకి సంగమేశ్వరుడికి 54 రోజులకు సంబంధించిన హుండీలను లెక్కించగా భక్తులు 38లక్షల 24వేల 9రూపాయలను అందించారు. ఆలయంలోని హుండీలను బుధ వారం అధికారుల, సిసి కెమెరాల నిఘాలో లెక్కించారు. కామారెడ్డిలోని రాజరాజేశ్వరీ సేవా సమితి ఆధ్వర్యంలో హుండీని లెక్కించినట్లు ఆలయ ఇఒ శశిధర్, ఆలయ కమిటి చైర్మన్ నీలా వెంకటే శంలు తెలిపారు. ఆలయ ధర్మకర్తలు ఎంపీ నాగన్న, లక్ష్మయ్య, జూనియర్ అసిస్టెంట్ శివకుమార్, ఆలయ అర్చ కులు దిలీప్ జ్యోషి, బసయ్యస్వామి, సిద్దప్పలు పాల్గొన్నారు.

## ఇంటిగ్రేటెడ్ కాంప్లెక్స్‌కు ఫరీదుద్దీన్ పేరు



ఇంటిగ్రేటెడ్ మార్కెట్ కాంప్లెక్స్

**జహీరాబాద్, డిసెంబరు 28, ప్రభాతవార్త:** జహీరాబాద్ ప్రాంత అభివృద్ధికి ఎనలేని కృషి చేసిన మాజీ మంత్రి, మాజీ ఎమ్మెల్సీ స్వర్గీయ మహ్మద్ ఫరీదుద్దీన్ సేవలు కలకాలం గుర్తుండిపోతాయని, అందుకు ఫరీదుద్దీన్ జ్ఞాపకార్థంగా పట్టణంలోని జాతీయ రహదారిపై 10 కోట్ల రూపాయలతో నిర్మించి ప్రారం భించిన ఇంటిగ్రేటెడ్ మార్కెట్ కాంప్లెక్స్‌కు ఫరీదుద్దీన్ పేరును పెట్టారు. కాంప్లెక్స్‌ను ఆర్థిక మంత్రి తన్నీరు హరీష్‌రావు ప్రారంభించిన సందర్భంగా కాంప్లెక్స్‌ను ఫరీదుద్దీన్ పేరును పెట్టాలని ప్రజల కోరిక మేరకు ప్రకటించారు. మార్కెట్ కాంప్లెక్స్‌కు మహ్మద్ ఫరీదుద్దీన్ పేరు పెట్టడం పట్ల ఫరీదుద్దీన్ తన యుడు రాష్ట్ర బిఆర్ఎస్ నాయకులు మహ్మద్ తన్వీర్ కృతజ్ఞతలు తెలిపారు. కాంప్లెక్స్‌కు ఫరీదుద్దీన్ పేరు పెట్టడం పట్ల నియోజకవర్గ ప్రజలు ఆనందం వ్యక్తం చేశారు.



సమీక్షా సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ ప్రశాంత్ జీవన్ పాటిల్

## మన ఊరు మన బడి రాష్ట్రానికే ఆదర్శం

### జిల్లా కలెక్టర్ ప్రశాంత్ జీవన్ పాటిల్

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :** సిఎం స్వంత నియోజకవర్గం గజ్వేల్‌లో జరుగుతున్న మన ఊరు మన బడి పథకం పనులు రాష్ట్రానికే అదర్శంగా దిక్సూచిలా నిలపాలని జిల్లా కలెక్టర్ ప్రశాంత్ జీవన్ పాటిల్ సంబంధిత అధికారులను అదేశించారు. జిల్లా కలెక్టరేట్‌లో బుధవారం గజ్వేల్ నియోజకవర్గ మన ఊరు మన బడి పథకం కింద కేటాయించిన పాఠశాలల హెచ్ఎంలు, ఎస్ఎంసి చైర్మన్లు, ఎంఈవోలు,ఎ ంపిడిఓలు, ఎపిఓలు, ఇంజనీరింగ్ అధికారులు, సర్పంచ్‌లు, కౌన్సిలర్లతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ పాఠశాలలో అన్ని పనులు పూర్తి చేసి జనవరి మొదటి వారంలో ప్రారంభించడానికి సిద్ధం చేయాలన్నారు. ఈజీఎస్ పనులను రోజు వారిగా పర్యవేక్షణ చేయాలన్నారు. మన ఊరు మన బడి పకథం పనుల్లో నాణ్యతలో పించకుండా పనులు వేగవంతం చేయాలన్నారు. కార్యక్రమంలో అధికారులు పిడి గోపాల్‌రావు, డిఈఒ శ్రీనివాస్‌రెడ్డి, ఈఈ శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## దేశానికి స్వాతంత్ర్యం తెచ్చింది కాంగ్రెస్ పార్టీయే

### -డీసీసీ అధ్యక్షులు కంఠారెడ్డి తిరుపతిరెడ్డి



సీనియర్ కాంగ్రెస్ నాయకులను సన్మానిస్తున్న డీసీసీ అధ్యక్షులు కంఠారెడ్డి

**మెదక్ మున్సిపాలిటీ, డిసెంబర్28 ప్రభాతవార్త:** కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని బుధవారం మెదక్ పట్టణంలోని డీసీసీ కార్యాలయంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కంఠారెడ్డి తిరుపతిరెడ్డి కాంగ్రెస్ జెండా ఎగురవేసి, సీనియర్ కాంగ్రెస్ నాయకులను సన్మానించారు. ఈ సందర్భంగా డీసీసీ అధ్యక్షులు కంఠారెడ్డి తిరుపతిరెడ్డి మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్య కోసం నాడు కాంగ్రెస్ పార్టీ పోరాటం చేసిందని, అలాగే నాలుగు కోట్ల తెలంగాణ ప్రజల ఆకాంక్షను నెరవేర్చింది కూడా కాంగ్రెస్ పార్టీయే అని అన్నారు. దేశంలో, రాష్ట్రంలో నేడు నియంతల పాలన నడుస్తుందని, ప్రజల ఆకాంక్షలకు వ్యతిరేకంగా ప్రభుత్వాలు నడుస్తున్నాయని ఆయన దుయ్యబట్టారు. ఈ కార్యక్రమంలో పీసీసీ నాయకులు మామిళ్ల ఆంజనేయులు, మ్యాడం బాలకృష్ణ, ప్రభాకర్‌రెడినడ, శ్రీకాంతప్ప, ఆవుల భాగ్యలక్ష్మి, గూడూరి ఆంజనేయులు, రమేష్‌రెడ్డి, రాజలింగం, శ్రీనివాస్, శ్యాంరెడ్డి, పల్లె రాంచందర్‌గౌడ్, శ్యాంసుందర్, మంగ మోహన్, గోవింద్ నాయక్, ప్రేమ్ కుమార్, భూపతి యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ పంచాయతీ ఖాతా నుంచి ఖాళీ చేసిన నిధులను వారం రోజుల్లో తిరిగి జమ చేయకపోతే పార్టీలకు అతీతంగా ప్రగతి భవన్ ముట్టడిస్తాం



విలేకరులతో మాట్లాడుతున్న సర్పంచ్‌లు

**తొగుట, డిసెంబర్ 28, ప్రభాతవార్త :** గ్రామ పంచాయతీలకు కేంద్ర ప్రభుత్వం కేటాయించిన 15వ ఫైనాన్స్ నిధులను గ్రామ పంచాయతీ ఖాతాలలో నుంచి సర్పంచ్‌లకు, ఉప సర్పంచ్‌లకు తెలియకుండా నిధులను ఖాళీ చేయడం దుర్మార్గపు చర్య అని మండల సర్పంచ్‌ల ఫోరం ప్రధాన కార్యదర్శి చిక్కుడు చంద్రం అన్నారు. బుధవారం అయన విలేకరులతో మాట్లాడారు. సర్పంచ్‌ల నిధులను ఖాళీ చేయడం సిగ్గు చేటని అవ్వ పెట్టదు అడుక్కోనివ్వదు అన్నట్లుగా సిఎం పాలన ఉందన్నారు. గ్రామాల్లో సర్పంచ్‌లు అప్పులు చేసి అభివృద్ధి పనులు చేస్తే బిల్లులు రాక ఇబ్బందులు పడుతుంటే పట్టించుకొని ప్రభుత్వం వచ్చిన నిధులను ఖాతాల నుంచి ఖాళీ చేయడం ఏమిటని ప్రశ్నించారు. వారం రోజుల్లో గ్రామ పంచాయతీ ఖాతా నుంచి ఖాళీ చేసిన నిధులను తిరిగి జమ చేయకపోతే పార్టీలకు అతీతంగా సర్పంచ్‌లమందరం ప్రగతి భవన్ ముట్టడిస్తామన్నారు. సమావేశంలో శ్రీకాంత్‌రెడ్డి, నంట స్వామి రెడ్డి, తొలకంటి రాజు, కళ్యాణ్‌దాస్, రమేష్, ఎల్లం, చంద్రం పాల్గొన్నారు.

## రమణారెడ్డి పైన విజిలెన్స్ విచారణ జరుపాలి

### ఎస్ఎఫ్ఐ డిమాండ్

**మద్దురూ, డిసెంబర్ 28, ప్రభాతవార్త :** మద్దురూ మండల కేంద్రంలోని ఎస్సీ ప్రీమిటిక్ హాస్టల్ వార్డెన్ రమణారెడ్డిని సస్పెండ్ చేయాలని మద్దురూ మండల ఎస్ఎఫ్ఐ కార్యదర్శి సంజయ్ డిమాండ్ చేశారు. బుధవారం అయన మాట్లాడుతూ గతంలో దుద్దెడలో ఉన్న సమయంలో విద్యార్థులను కొట్టి హాస్టల్ మూసి వేయించారని అరోపించారు. మద్దురూ హాస్టల్‌లో 30 మంది విద్యార్థులు ఉంటే 80 మంది విద్యార్థులు ఉన్నారని బిల్లు తీసుకోవడం జరుగుతుందని అరోపించారు. రోజు విద్యార్థులకు మెనూ ప్రకారం కాకుండా నీళ్ల చారు, పురుగుల అన్నం విద్యార్థులకు పెడుతూ దొంగ బిల్లులు పెట్టుకుంటూ ప్రభుత్వాన్ని మోసం చేస్తున్నారని తెలిపారు. రమణారెడ్డి చేస్తున్న మోసాలపై విజిలెన్స్ విచారణ చేయాలన్నారు. ఏ ఒక్క రోజు కూడా విద్యార్థులకు అందుబాటులో ఉండరని విద్యార్థులకు ఇబ్బందులు వస్తే ఇంటికి వెళ్లాల్సి వస్తుందన్నారు. హాస్టల్ వార్డెన్ రమాణరెడ్డిపై చర్యలు తీసుకోకపోతే ఎస్ఎఫ్ఐ అధ్వర్యంలో అందోళనలు చేస్తామన్నారు.

## జడ్పీటిసి మల్లేశం హత్య కేసులో

# ఇద్దరు నిందితుల రిమాండ్

### కారు, కమ్మకత్తి స్వాధీనం : సీపీ శ్వేత





జడ్పీటిసి హత్య కేసు వివరాలను వెల్లడిస్తున్న సీపీ శ్వేత

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :** చేర్యాల మండల జడ్పీటిసి శెట్టి మల్లేశం హత్య కేసులో నంగి సత్యనారాయణ (32)గురుజకుంట ఉప సర్పంచ్, బస్వరాజు సంపత్‌కుమార్(24) ట్రాక్టర్ డ్రైవర్ ఇద్దరు నిందితులను బుధవారం అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు సీపీ ఎన్.శ్వేత తెలిపారు. సీపీ కార్యాలయంలో బుధవారం అమె అడిషనల్ డీసీపీ అడ్మిన్ సందెపొగు మహేందర్‌తో కలిసి విలేకరులతో మాట్లాడారు. గురుజకుంట గ్రామానికి చెందిన చేర్యాల జడ్పీటిసి శెట్టి మల్లేశం ఈనెల 26న ఉదయం తన ఇంటి నుంచి వాకింగ్ చేసుకుంటూ గురుజకుంట క్రాస్ రోడ్డు వైపు నడుచుకుంటూ గురుజకుంట వెళ్తుండగా మార్గ మధ్యలో గుర్తు తెలియని వ్యక్తులు కత్తులతో దాడి చేసి పారిపోయినట్లు తెలిపారు. వెంటనే చికిత్స నిమిత్తం సిద్దిపేటకు తరలించినట్లు తెలిపారు. పరిస్థితి విషమించడంతో హైదారాబాద్‌ఉ తరలించగా యశోద అసుపత్రిలో చికిత్సపొందు మృతి చెందినట్లు తెలిపారు. జడ్పీటిసి శెట్టి మల్లేశం తన ఎదుగుదలకు అడ్డు వస్తున్నాడని కుల సంఘ ంలో, గ్రామ రాజకీయ విషయంలో భేదాభిప్రాయాలు మనుసులో పెట్టుకొని మల్లేశంను చంపి అడ్డు తొలగించుకోవాలన్న ఉద్దేశ్యంతో పథకం ప్రకారమే నంగి సత్యనారాయణ, బస్వరాజు సంపత్‌కుమార్‌లు కారులో గ్రామ శివారులోని వాటర్ ప్లాంట్ వద్ద కాపు కాశారని తెలిపారు. మల్లేశం వాకింగ్ చేసుకుంటూ కారు ముందు నుంచి వెళ్లిపోగానే ఇదే అదునుగా భావించిన నిందితులు కారును అతివేగంగా నడిపి మల్లేశంకు టక్కర్ ఇవ్వగానే కింద పడిపోయాడని తెలిపారు. వెంటనే కారులోంచి దిగిన నిందితులు కమ్మకత్తితో తలపైన బలంగా కొట్టినట్లు వివరించారు. మల్లేశంను హత్య చేసిందిమేమేనని ఇద్దరు నిందితులు నేరం ఒప్పుకుని లొంగిపోయారని తెలిపారు. హత్యకు ఉపయోగించిన కారు, కమ్మకత్తి స్వాధీనం చేసుకొని ఇద్దరు నిందితులను రిమాండ్‌కు తరలించినట్లు తెలిపారు. కేసు పరిశోధన జరుగుతుందని సీపీ వివరించారు.

## సృజనాత్మకతను వెలికి తీయడానికే టిఎల్ఎమ్ మేళాలు

### ఎంపిపి జ్యోతి సురేశ్‌నాయక్, మున్సిపల్ కమిషనర్ వెంకట్ గోపాల్



టిఎల్ఎమ్ మేళాలో బోధనా సామాగ్రిని, పరికరాలను తిలకిస్తున్న అధికారులు, ప్రజా ప్రతినిధులు తదితరులు

**నర్సాపూర్, డిసెంబర్ 28, ప్రభాతవార్త:** విద్యార్థుల్లోస్రృనాత్మకతను వెలికి తీసుకోచ్చేందుకు మరియు వారి మేధస్సును పెంచడానికి టిఎల్ఎమ్ మేళాలు ఎంతగానో ఉపయోగ పడతాయని ఎంపిపి జ్యోతి సురేశ్‌నాయక్,మున్సిఫల్ కమీషనర్ వెంకట్ గోపాల్ పేర్కొన్నారు.బుధవారం మండల విద్యాశాఖ అధ్వర్యంలో తొలిమెట్టు కార్యక్రమంలో బాగంగా నర్సాపూర్‌లోని బాలికల ఉన్నత పాఠశాలలో మండల స్థాయి టిఎల్ఎమ్ మేళాను మండల నోడల్ ఆఫీసర్ చంద్రశేఖర్ అధ్యక్షతనలో నిర్వహించారు.ఈ మేళాను ఎంపిపి జ్యోతి సురేశ్‌నాయక్,ఎంఇఒ బుచ్యానాయక్, నర్సాపూర్ మున్సిఫల్ కమీషనర్ వెంకట్‌గోపాల్, ఎంపిపి ఉపాధ్యక్షులు వెంకటనర్సింగరావు, బాలికల ఉన్నతపాఠశాల ప్రధానోపాధ్యాయులు చంద్రశేఖర్, విశ్రాంత ప్రధానోపాధ్యాయుల సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షులు గుండం మోహన్‌రెడ్డి తదితరులు సందర్శించి తిలకించి తమ సంతృప్తిని వ్యక్తం చేశారు. ఈ మేరకు ఈ మేళాలో మండల పరిధిలోని 55 పాఠశాలలకు చెందిన ఉపాధ్యాయులు తయారు చేసిన బోధనా సామాగ్రిని ఈ ప్రదర్శనలో ఉంచారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ తక్కువ ఖర్చుతో విద్యార్థులకు సులభంగా అర్థమయ్యే రీతిలో టిఎల్ఎమ్ మేళాలో ప్రదర్శించిన విద్యాసామాగ్రి విధ్యార్థులకు ఎంతగానో ఉపయోగ పడుతుందని అన్నారు.ఇలాంటి మేళా లో విద్యార్థులు, ఉపాధ్యాయులు తయారు చేసిన పరికరాలు వారికి మరింత ఉపయోగ పడుతుందని అన్నారు.ఈ మేళాల ప్రదర్శనలు నిర్వహించడం వల్ల కొత్తకొత్త పరికరాలు తెలుసుకొని ఉపాధ్యాయులకు కూడ మెరుగైన బోధన చేసేం దుకు ఉపకరిస్తుందని అన్నారు ఈమేరకు విద్యార్థులు ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలను సద్వినియోగం చేసుకొని ముందుకు సాగాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలోఎంపిపి జ్యోతి సురేశ్‌నాయక్, నర్సాపూర్ మున్సిఫల్ కమీషనర్ వెంకట్‌గోపాల్, ఎంపిపి ఉపాధ్యక్షులు వెంకటనర్సింగరావు, బాలికల ఉన్నతపాఠశాల ప్రధానోపాధ్యాయులు చంద్రశేఖర్, విశ్రాంత ప్రధానోపాధ్యాయుల సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షులు గుండం మోహన్‌రెడ్డి లతో పాటు ఉపాధ్యాయ సంఘాల నాయకులు శ్రీనివాస్‌రావు,సామ్యానాయక్, ఎల్‌కె. చందర్,ఎల్. శ్రీనివాస్, గణేశ్, వివిద పాఠశాలల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## సీసీ కెమెరాలతో క్రైమ్ రేట్‌ను తగ్గించేలా చర్యలు

### -జిల్లా ఎస్పీ రోహిణి ప్రియదర్శిని





మాట్లాడుతున్న జిల్లా ఎస్పీ రోహిణి ప్రయదర్శిని

**మెదక్ అర్బన్, డిసెంబర్28 ప్రభాతవార్త:** జిల్లా కేంద్రం మెదక్ పట్టణంలోని ఏఆర్ హెడ్ క్వార్టర్స్‌లో బుధవారం జిల్లా ఎస్పీ రోహిణి ప్రియదర్శిని వార్షిక ప్రెస్ మీట్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ రోహిణి ప్రియదర్శిని మాట్లాడుతూ ఈ సంవత్సరం జరిగిన అన్ని క్రైమ్స్‌ను గుర్తించడం జరిగిందని, 23 హత్యలు, 4 ఆస్తి కోసం హత్యలు, 43 అపహరణలు, 47 అత్యాచారాలు జరిగాయన్నారు. దొంగతనం కేసులలో కూడా అన్ని దాదాపు పూర్తిగా గుర్తించడం జరిగిందని, దొంగతనం చేసిన సొమ్మును కూడా పూర్తి స్థాయిలో రికవరీ చేయడం జరిగిందన్నారు. జిల్లాలో సైబర్ క్రైమ్ కేసులు గత సంవత్సరంలో ఎక్కువ మొత్తంలో నమోదు కావడం జరిగిందని, ఈ సంవత్సరం సైబర్ క్రైమ్స్ జరగకుండా కళాబృందం ద్వారా అవగాహన కల్పించడం జరిగిందన్నారు. అలాగే యువత సైబర్ నేరగాళ్ల వలలో పడకుండా అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందన్నారు, రోడ్డు ప్రమాదాలు జరగకుండా ట్రాఫిక్ రూల్స్‌ను కఠినంగా అమలు చేయడం జరుగుతుందని, త్వరలోనే ట్రాఫిక్ పోలీస్ స్టేషన్‌ను ఏర్పాటు చేస్తామన్నారు. ప్రతి గ్రామంలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకునే విధంగా అవగాహన కల్పించడమే కాకుండా కొన్ని ప్రాంతాల్లో ఏర్పాటు కూడా పూర్తి చేయడం జరిగిందన్నారు. క్రైమ్స్‌లో పట్టుబడ్డ వాహనాలను వేలం వేడయం ద్వారా 30 లక్షల రూపాయలను ప్రభుత్వానికి అందించడం జరిగిందన్నారు. రైల్వే స్టేషన్ వద్ద నూతన భరోసా సెంటర్ నిర్మాణ పనులు జరుగుతున్నాయన్నారు. అదనపు ఎస్పీ బాలస్వామి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మహిళ పట్ల మహిళల పట్ల జరుగుతున్న అఘాయిత్యాలను అరికట్టేందుకు చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. మహిళలు, బాలికలపై అత్యాచారం జరిగితే అండగా ఉండేందుకు భరోసా కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని, స్కూల్స్, కాలేజీల్లో 640 కార్యక్రమాలను చేపట్టడం జరిగిందన్నారు. వరకట్నం కేసులు, గృహహింస చట్టం కేసులు ఈ సంవత్సరం 137 నమోదు కావడం జరిగిందన్నారు. షీం టీమ్ ద్వారా 27 కేసుల్లో యువతకు కౌన్సిలింగ్ ఇవ్వడం జరిగిందన్నారు. ఈ సమావేశంలో అదనపు ఎస్పీ బాలస్వామి, డీఎస్పీలు సైదులు, యాదగిరిరెడ్డి, సీఐలు మధు, విజయ్, చంద్రశేఖర్‌రెడ్డి, ఎస్ఐలు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాలో శాంతి భద్రతల పరిరక్షణ : సీపీ శ్వేత



విలేకరులతో మాట్లాడుతున్న సీపీ శ్వేత

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :** జిల్లాలో ఈ యేడు 11 శాతం నేరాలు తగ్గుముఖం పట్టడంతో పాటు దొంగలించబడిన సొత్తులో 12 శాతం రికవరీ చేయడం జరిగిందని సీపీ ఎన్.శ్వేత తెలిపారు. సీపీ కార్యాలయంలో బుధవారం అడిషనల్ డీసీపీ అడ్మిన్ సందెపొగు మహేందర్‌తో కలిసి ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పోలీసు కమిషనరేట్ పరిధిలోని 2022 వార్షిక ప్రగతిని వివరించారు. ఈ సందర్భంగా అమె మాట్లాడుతూ 29 శాతం పోక్సో, 14 శాతం రేప్ కేసులు తగ్గాయన్నారు. రోడ్డు ప్రమాదాలు 26 శాతం, 16 శాతం మరణాలు కూడా తగ్గుముఖం పటినట్లు వివరించారు. మద్యం సేవించి వాహనాలు నడపడం మూలంగానే రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని తెలిపారు. రోడ్డు ప్రమాదాల నివారణ కోసం రాజీవ్ రహదారిపై అతి వేగంగా వెళ్లే వాహనాలపై స్పీడ్ లేజర్ గన్ ద్వారా కేసులు నమోదు చేసి జరిమానాలు విధించడం జరిగిందన్నారు. సైబర్ నేరాల కింద జిల్లాలో రూ.22,99,219 డబ్బులు ఫ్రీజ్ చేయడం జరిగిందన్నారు. జిల్లాలో సంచలనంగా మారిన సిద్దిపేట సబ్ రిజిస్ట్రర్ కార్యాలయం వద్ద జరిగిన దొంగ తనం,దుబ్బాక మండలంలో తుపాకితో కాల్చి హత్యాయత్నానికి పాల్పడిన కేసులను 48 గంటల్లో చేధించినట్లు తెలిపారు. సైబర్ నేరాలు, మూఢ నమ్మకాలు, రోడ్డు ప్రమాదాల నివారణ కోసం జిల్లాలో పోలీసు శాఖ ద్వారా కనువిప్పు కళా బృందం ద్వారా ప్రదర్శనలు నిర్వహించి ప్రజల్లో అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు. నేరాలను అదుపులో ఉంచడానికి జిల్లా వ్యాప్తంగా 7015 సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. 2023లో మహిళలు, బాలికల, కుటుంబ సమస్యల కేసులు, శాంతిభద్రత పర్యవేక్షణకు ప్రత్యేక నిఘా ఏర్పాటు సైబర్ నేరాలపై అవగాహన నేరాల తగ్గుదలే ధ్యేయంగా ముందుకు సాగాలని నిర్ణయం తీసుకున్నట్లు వివరించారు. కమిషనరేట్ పరిధిలో వర్టికల్ వారీగా విధి నిర్వహణలో ప్రతిభ కనబరిచిన అధికారులకు, సిబ్బందికి రివార్డులు అందించడం జరుగుతుందన్నారు. సెలవులు, పండగలు లేకుండా 24 గంటలు ప్రజల కోసం పోలీసులు విధులు నిర్వహించడం జరుగుతుందన్నారు. శాంతిభద్రతల పరిరక్షణ. నేరాల తగ్గుముఖమే ధ్యేయంగా ముందుకు సాగుతున్నామన్నారు.



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఏకే. గంగాధర్‌రావు

## తెలంగాణలో టీడీపీకి

# పూర్వ వైభవం తీసుకొస్తాం

### -త్వరలో తెలంగాణ అంతటా టీడీపీ బహిరంగ సభలు

### - రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గంగాధర్‌రావు

**మెదక్ మున్సిపాలిటీ, డిసెంబర్28 ప్రభాతవార్త:** రండి.. కదలి రండి తెలుగుదేశం పార్టీ పిలుస్తోందని, తెలంగాణలో టీడీపీ పూర్వ వైభవానికి పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు దిశా నిర్దేశంతో తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కాసాని జ్ఞానేశ్వర్ సారథ్యంలో ముందకు సాగుతామని టీడీపీ ప్రధాన కార్యదర్శి ఏకే. గంగాధర్‌రావు అన్నారు. గురువారం మెదక్ పట్టణంలోని జిల్లా కార్యాలయంలో ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా వారు విలేకరులతో మాట్లాడుతూ ఖమ్మం బహిరంగ సభ సక్సెస్‌తో క్యాడర్‌లో నూతనోత్సాహం వచ్చిందని, బీఆర్ఎస్ పార్టీ నేతల గుండెల్లో రైళ్లు పరుగెడుతున్నాయన్నారు. టీడీపీ హయాంలోనే బీసీలకు పెద్దపీట వేయడం జరిగిందని, ప్రస్తుత బీఆర్ఎస్ పాలనలో కుటుంబ పాలన సాగుతుందన్నారు. ప్రజలు బీఆంఎస్‌కు వీఆర్ఎస్ ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. తెలంగాణ వ్యాప్తంగా టీడీపీకి గ్రామాల్లోనూ, పట్టణాల్లోనూ క్రమశిక్షణ గల బలమైన క్యాడర్ ఉందని, టీడీపీ పిలుస్తోంది.. ఇతర పార్టీలోకి వెళ్లిన వారు తిరిగి రండి అని ఆయన పిలుపునిచ్చారు. మెదక్‌లో టీడీపీ అభ్యర్థి బరిలో ఉంటారని ఆయన స్పష్టం చేశారు. టీడీపీ మెదక్ పార్లమెంట్ ఇంచార్జి అఫ్జల్ మాట్లాడుతూ బడుగు, బలహీన వర్గాల్లో రాజకీయ చైతన్యాన్ని నిపింది టీడీపీ పార్టీయేనన్నారు. టీడీపీ యువతకు పెద్దపీట వేస్తుందని, తెలంగాణలో తెలుగుదేశం పార్టీ బలోపేతం దిశగా ముందుకు సాగుతామన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగు యువత రాష్ట్ర ఉపాధ్యక్షులు ఏకే. రమేష్ చందర్‌రావు, మెదక్ పట్టణ అధ్యక్షులు కరీం, మెదక్ మండల అధ్యక్షులు లక్ష్మణ్ యాదవ్, హవేళిగనపూర్ మండల అధ్యక్షులు దమ్ము యాదగిరి, చిన్నశంకరంపేట మండల అధ్యక్షులు ప్రభాకర్, టీడీపీ ప్రచార కార్యదర్శి కరుణాకర్, మాజీ సర్పంచి రాజమల్లు, వెంకటేశం, దుర్గాప్రసాద్, వెంకటేశం, అల్లుడు శ్రీను, గోపాల్, యాదగిరి, పోచయ్య, మాణిక్యదాసు తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా సిద్దిబుద్ది సమేత

# గణపతి కళ్యాణోత్సవం



సిద్దివినాయక ఆలయంలో గణపతి కళ్యాణోత్సవం జరుపుతున్న దృశ్యం

**న్యాల్‌కల్, డిసెంబరు 28, ప్రభాతవార్త:** ప్రథమ పూజలందుకునే పార్వతీ తనయుడు గణపతి కళ్యాణోత్సవం సిద్దిబుద్దితో అంగరంగ వైభవంగా నిర్వహించారు. మండలంలోని రేజింతల్ గ్రామ శివారులోని స్వయంభూవు శ్రీ సిద్దివినాయక జయంతి 223వ జయంతి ఉత్సవాలు ఈ నెల 24వ తారీఖు నుంచి కొనసాగుతున్న విషయం పాఠకులకు విధితమే. ఆలయ ఆవరణలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన హోమ గుండాల్లో వందలాది మంది దంపతులు రెండు రోజుల పాటు వందలాది మంది వేద బ్రాహ్మణులు వేద మంత్రాలు వల్లిస్తుండగా గణపతి, శతచండి హవనములు, ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఉత్సవాలకు రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావు, ఎంపి బిబి పాటిల్, ఎమ్మెల్యే కొనింటి మాణిక్‌రావు, డిసిఎంఎస్ చైర్మన్ మల్కాపురం శివకు మార్, టూరిజం కార్పోరేషన్ రాష్ట్ర చైర్మన్ శ్రీనివాస్ గుప్తా తదితర ప్రముఖులు, జిల్లాలోని ఆయా ప్రాంతాలతో పాటు కర్ణాటక, మహారాష్ట్ర ప్రాంతాల నుంచి వేల సంఖ్యలో భక్తులు చేరుకుని స్వామి వారిని దర్శించుకున్నారు. ఆలయానికి చేరుకున్న భక్తులకు ఆలయ కమిటి ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాలు సైతం నిర్వహించారు. ఉత్సవాల ముగింపును పురష్కరించుకుని బుధవారం ఆలయ ఆవరణలో వేలాది మంది హాజరుకాగా వేద బ్రాహ్మణులు మంత్రాలు వల్లిస్తూ సిద్దిబుద్ది సమే తంగా గణపతి కళ్యాణోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. జయంతి ఉత్సవాలను ప్రశాంతంగా ఘనంగా ముగియడంతో ఆలయ అర్చ కులు మోహన్‌రావు, వినోద్, ప్రకాశ్, వెంకటేశ్, ఆలయ కమిటి అధ్యక్షులు రేజింతల్ అశోక్, కార్యదర్శి అల్లాడి నర్సింలులు సం తోషం వ్యక్తం చేశారు.

## బ్రేయిన్ స్ట్రోక్‌తో వార్డు సభ్యుడి మృతి

**పాపన్నపేట, డిసెంబరు 28, ప్రభాతవార్త:** బ్రేయిన్ స్ట్రోక్‌తో వార్డు సభ్యులు మఠం తిరుపతి మృతి చెందిన సంఘటన బుధవారం మండలంలోని ఎల్లపూర్ గ్రామంలో చోటు చేసుకుంది. గ్రామస్థుల కథనం ప్రకారం... గ్రామానికి చెందిన మఠం తిరుపతి పంచాయితీ 8వ వార్డు సభ్యులుగా సేవలు అందిస్తున్నారు. వ్యవసాయ దారుడైన మఠం తిరుపతి మూడు రోజుల క్రితం వ్యవసాయ క్షేత్రంల పనులు చేసుకుంటున్న తరుణంలో కుప్పకూలిపోవడంతో కుటుంబ సభ్యులు మెదక్ ఏరియా ఆస్పత్రిలో చేర్చించారు. తిరుపతి పరిస్థితి విషమంగా ఉండటంతో భాగ్యనగర్‌లోని మల్లారెడ్డి ఆస్పత్రికి తరలించగా ఆస్పత్రిలో చికిత్స అందుకుంటూ బుధవారం ఉదయం తిరిగిరాని లోకాలకు చేరిపోయాడన్నారు. వార్డు సభ్యులు మఠం తిరుపతి మృతి పంచాయితీకి తీరని లోటని గ్రామ సర్పంచ్ ప్రభాకర్‌రెడ్డి విచారం వ్యక్తం చేశారు.



ఆవిర్భావ వేడుకల్లో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు

## ఘనంగా కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**వెల్దుర్తి, డిసెంబర్ 28 ప్రభాతవార్త:** మండల కేంద్రంలో బుధవారం కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా పార్టీ జెండాను కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆవిష్కరించారు. కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో కాంగ్రెస్ పార్టీ నాయకులు, వైస్ ఎంపీపీ సుధాకర్‌గౌడ్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నర్సింహారెడ్డి, ఎంపీటీసీ భాస్కర్‌గౌడ్, నాయకులు మల్లేశం, రాజు, రవీందర్, కృష్ణలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్య కోసం నాడు కాంగ్రెస్ పార్టీ పోరాటం చేసిందని, అలాగే నాలుగు కోట్ల తెలంగాణ ప్రజల ఆకాంక్షను నెరవేర్చింది కూడా కాంగ్రెస్ పార్టీయే అని అన్నారు. రానున్న రోజుల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## జనవరి 4 నుంచి మల్లికార్జుస్వామి బ్రహ్మోత్సవాలు



బ్రహ్మోత్సవాల వాల్‌పోస్టర్ ఆవిష్కరించిన మల్లేష్‌గౌడ్ తదితరులు

**నర్సాపూర్, డిసెంబర్ 28 ప్రభాతవార్త:** నర్సాపూర్ మండలం గొల్లపల్లి లోని జనవరి 4న శ్రీకేతకీ భ్రమరాంబిక సహిత మల్లికార్జునస్వామి బ్రహ్మోత్సవాలను నాలుగు రోజులపాటు నిర్వహిస్తున్నట్లు ఆలయ నిర్మాణ దాత, బిజెపి నియోజకవర్గ కన్వీనర్ వాల్దాస్ మల్లేష్‌గౌడ్ తెలిపారు. బుధవారం గొల్లపల్లి గ్రామంలో శ్రీమల్లికార్జునస్వామి ఆలయంలోబ్రహ్మోత్సవాల వాల్ పోస్టర్‌ను ఆయన ఆవిష్కరించారు. బ్రహ్మోత్సవాల్లో భాగంగా 4న గంగ పటం వేయుట, 5న ఘటాబిషేకం, గండ దీపాలు, దేవుని లగ్నం, అగ్ని గుండాలు, బోనాలు, బండ్ల ఊరేగింపు తీర్థప్రసాద వితరణ, 6న రుద్ర యాగం, సత్యనారాయణ వ్రతాలు, పూజలు, 7న రథోత్సవం, హారతీ, తీర్థ ప్రసాద వితరణ ఉంటుందని తెలిపారు. బ్రహ్మోత్సవాలకు దుబ్బాక, హుజూరాబాద్ ఎమ్మెల్యేలు రఘునందన్‌రావు, ఈటెల రాజేందర్, మాజీ ఎంపి భూర నర్సయ్యగౌడ్, మాజీ ఎమ్మెల్యే నందీశ్వర్‌గౌడ్ హాజరవుతున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బోయిని కృష్ణ, కోళ్ల నర్సింలు, ఉప్పలపు నర్సింలు, ముకుందరెడ్డి, కృష్ణగౌడ్, కమ్మరి రాజు, ఆంజనేయులు, సంయోద్దీన్, తదితరులు పాల్గొన్నారు.

## 2023 నూతన క్యాలెండర్ ఆవిష్కరణ



2023 నూతన క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే మదన్‌రెడ్డి

**నర్సాపూర్, డిసెంబర్ 28, ప్రభాతవార్త:** ఆర్యవైశ్య సంఘం నర్సాపూర్ పట్టణ కార్యవర్గం ఆధ్వర్యంలో 2023 సంవత్సరం నూతన క్యాలెండర్‌ను బుధవారం ఎమ్మెల్యే సిహెచ్ మదన్‌రెడ్డి ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్యవైశ్యుల అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. కాగా ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఎమ్మెల్యే మదన్‌రెడ్డిని శాలూవాతో, పూలమాలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఆర్య వైశ్య సంఘం అధ్యక్షులు ఇమ్మడి శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి జొన్నవాడ మల్లేషం, కోశాధికారి హరీష్, ఆర్యవైశ్య సంఘం జిల్లా ఉపాధ్యక్షులు నోముల పాండు, రేఖ వెంకటేశం, నోముల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## మెదక్‌లో టిఎల్‌ఎం మేళా ప్రారంభం



మాట్లాడుతున్న మున్సిపల్ వైస్ చైర్మన్ మల్లికార్జున్‌గౌడ్

**మెదక్ అర్బన్, డిసెంబర్ 28 ప్రభాతవార్త:** మెదక్ పట్టణంలోని బాలికల ఉన్నత పాఠశాలలో బుధవారం జరిగిన మండల స్థాయి టీఎల్‌ఎం మేళా ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మెదక్ మున్సిపల్ వైస్ చైర్మన్ మల్లికార్జున్‌గౌడ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా మండలంలోని కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులతో కలిసి టీఎల్‌ఎం మేళాను ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఉపాధ్యాయులందరూ చక్కని ప్రదర్శనలతో రావడం అభినందనీయమని,విద్యార్థులకు నాణ్యమైన విద్యా బోధన అందించడంలో ఈ బోధన ఉపకరణాలు ఎంతో దోహదపడతాయని అభిప్రాయడం వ్యక్తం చేశారు. బడుగు, బలహీన వర్గాల పిల్లలే ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్నందున ఉపాధ్యాయులందరూ అంకితభావంతో పనిచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల నోడల్ అధికారి వరప్రసాద్, అన్ని కాంప్లెక్స్‌ల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ సంఘం నాయకులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధలతో మహపడిపూజ

**చిన్నశంకరంపేట, డిసెంబర్ 28, ప్రభాతవార్త:** పట్టణంలోని అయ్యప్ప స్వామి ఆలయంలో నిర్వాహకులు రంగరావు, గంగానరెందర్ ఆధ్వర్యంలో నిర్వహించిన అయ్యప్పస్వామి మహపడిపూజలో ఎమ్మెల్సీ శేరి సుభాష్‌రెడ్డి, ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి పాల్గొని పూజలు నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమంలో పాల్గొని భక్తులతోకలసి భోజనం చేశారు. ఆలయ అభివృద్ధికి కృషిచేస్తానని వారు తెలిపారు. చిన్నశంకరంపేట, రుద్రారం, అంబాజిపేట, చేగుంట, రామాయంపేట మండలాల నుండి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు. కార్యక్రమంలో భారాస పార్టీ మండల అధ్యక్షుడు పట్లోరి రాజు, రైతుబంధు మండల అధ్యక్షుడు లక్ష్మారెడ్డి, సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు పూలపల్లి యాదగిరి, పట్టణ సర్పంచ్ రాజిరెడ్డి, న్యాయవాది జనార్ధన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఏఐబిఈఎస్ఎస్ నర్సాపూర్ డివిజన్ కార్యవర్గం ఏర్పాటు

**నర్సాపూర్, డిసెంబర్ 28, ప్రభాతవార్త:** ఆల్ ఇండియా బంజారా ఏంప్లాయిస్ సేవాసంఘం(ఏఐబిఈఎస్ఎస్) నర్సాపూర్ డివిజన్ నూతన కార్యవర్గాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. బుధవారం ఎన్‌జిఓ భవన్‌లో ఏఐబిఈఎస్ఎస్ కార్యవర్గ సమావేశంలో కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఎన్నికల అధికారిగా జిల్లా అధ్యక్షుడు చాందిరామ్, జిల్లా ప్రధాన కార్యదర్శి సామ్యానాయక్ వ్యవహరించారు. ఏఐబిఈఎస్ఎస్ నర్సాపూర్ డివిజన్ అధ్యక్షుడిగా ఆర్.విజయసింగ్, ప్రధానకార్యదర్శిగా ఎన్.రవీందర్, అసోసియేట్ అధ్యక్షుడిగా ఎన్.రమేశ్, కోశాధికారిగా బీమ్లా ఎన్నికకాగా గౌరవ అధ్యక్షులుగా ధన్‌సింగ్, ఉపాధ్యక్షులుగా రాజు, దేవిసింగ్, హీరా, రామ్ సింగ్, కార్యదర్శులుగా తారాసింగ్, రామ్‌సింగ్, విఠల్,రవికుమార్, దీప్లా, ప్రచార కార్యదర్శులుగా పిన్యా, నీలావతి, రాజ్‌కుమార్, సాంస్కృతిక కార్యదర్శిగా కళారాములు, గౌరవ సలహాదారులుగా శత్రుసింగ్, ఎం.చందర్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.



పెద్దశంకరంపేటలో మేళాలో ప్రదర్శించిన వాటిని పరిశీలిస్తున్న దృశ్యం



పాపన్నపేటలో టిఎల్‌ఎం మేళాను ప్రారంభిస్తున్న ఎంపిపి చందన ప్రశాంత్‌రెడ్డి

# టిఎల్‌ఎం మేళ విజయవంతం

**రామాయంపేట, డిసెంబర్ 28, ప్రభాతవార్త :** పట్టణంలో బుధవారం జరిగిన ఉపాధ్యాయుల బోధన, అభ్యాసన ఉపకరణ మేళ విజయవంతం అయినట్లు ఉపాధ్యాయ సంఘం నాయకులు తెలిపారు. మున్సిపల్ చైర్మెన్ పల్లె జితేందర్‌గౌడ్ మేళాను ప్రారంభించగా, మార్కెట్ కమిటీ చైర్మన్ సరాఫ్ యాదగిరి, విహెచ్‌పి నేత పబ్బ సత్యనారాయణ పాల్గొన్నారు. మండలంలోని ప్రతి పాఠశాల నుండి ఉపాధ్యాయులు బోధనా అభ్యాసన ఉపకరణాలు తయారు చేసి మేళాలో ప్రదర్శించారు. ఈ కార్యక్రమానికి ఒక సబ్జెక్టుకు నలుగురు చొప్పున జడ్జిలు పాల్గొని 20 బోధనోపకరణాన్ని జిల్లాస్థాయికి ఎంపిక చేసి ప్రశంసా పత్రాలు, మెమెంటోలు అందజేశారు. ముగింపు కార్యక్రమంలో ఎస్ఎల్ఎన్ మోడల్ అధికారి కె.శ్రీనివాస్ ప్రశంసా పత్రాలు, మెమెంటోలు అందజేశారు. ఈ కార్యక్రమంలో రామాయంపేట జిల్లా బాలికల ఉన్నత పరిషత్ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సవిత, ప్రభుత్వ కళాశాల స్కూల్ ప్రధానోపాధ్యాయుడు రవీందర్, లక్ష్మాపూర్ పిజిహెచ్ఎం కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయుడు సుదర్శన మూర్తి, ఇతర సంఘాల నేతలు ఎస్టీయు అధ్యక్షుడు ఐరేని రవీందర్‌గౌడ్, సరాఫ్ ఇంద్రసేనాచారి, పిఆర్‌టియు అధ్యక్షుడు మరుపల్లి నర్సాగౌడ్, ఎల్ఎస్ సురేష్, టిపిటిఎఫ్ అధ్యక్షుడు అల్వాల రమేష్, కార్యదర్శి పి.మల్లేశం, ఆపస్ అధ్యక్షుడు మెట్టు శేఖర్, కార్యదర్శి గంభీర్‌రావు నాగేశ్వరరావు ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

**విద్యార్థులకు అర్థమయ్యేలా బోధించాలి: ఎంపిపి**

**పెద్దశంకరంపేట, డిసెంబర్ 28 ప్రభాతవార్త:** ప్రతి విద్యార్థికి అర్థమయ్యేరీతిలో ఉపాధ్యాయులు విద్యా బోధన చేయాలని ఎంపీపీ జంగం శ్రీనివాస్ అన్నారు. బుధవారం పట్టణంలోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో మండల స్థాయి బోధనాభ్యసన సామాగ్రి మేళాను నిర్వహించారు. మూడు కాంప్లెక్స్‌ల పరిధిలోని మొత్తం 39 పాఠశాలలకు చెందిన ఉపాధ్యాయులు తెలుగు, గణితం, ఆంగ్లం, పరిసరాల విభాగంలో సుమారు వందకు పైగా ఎగ్జిబిట్‌లను ప్రదర్శించారు. వీటిలో ఉత్తమమైన 12 ఎగ్జిబిట్‌లను ఎంపికచేసి వాటిని ప్రదర్శించిన ఉపాధ్యాయులను సన్మానించి ప్రశంసా పత్రాలను అందించారు. ఎంపిక చేయబడ్డ ఎగ్జిబిట్‌లతో జనవరి 4వ తేదీన జిల్లా కేంద్రంలో నిర్వహించి మేళాలో పాల్గొననున్నారు. విద్యార్థులకు సులభరీతిన బోధించడం ద్వారా ఉత్తమ ఫలితాలు సాధించవచ్చని ఎంపీపీ జంగం శ్రీనివాస్ అన్నారు. కార్యక్రమంలో నోడల్ అధికారి రాజేశ్వర్‌రావు, ఇంచార్జి తహశీల్దార్ చరణ్ సింగ్, ఎంపీపీ ఉపాధ్యక్షులు లక్ష్మీ రమేష్, పట్టణ సర్పంచి సత్యనారాయణ, ఎంపీటీసీల ఫోరం అధ్యక్షులు దత్తు, ప్రధానోపాధ్యాయులు రామచంద్రాచారి, విజయ్‌కుమార్, వెంకటేశం, సుజాత, విఠల్, శ్రీనివాస్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



ఉపాధ్యాయుల ఉపకరణ మేళాను ప్రారంభిస్తున్న మున్సిపల్ చైర్మన్ జితేందర్‌గౌడ్

**బోధనోపకరణాలతో విద్యాబోధన సులువు:ఎంపిపి**

**పాపన్నపేట, డిసెంబరు 28, ప్రభాతవార్త:** బోధన ఉపకరణాలతో విద్యా బోధన చేయడం సులువని ఎంపిపి అధ్యక్షురాలు చందన ప్రశాంత్ రెడ్డి అన్నారు. బుధవారం పాపన్నపేటలోని ఉన్నత పాఠశాలలో నిర్వహించిన టిఎల్‌ఎం మేళాను ఎంపిపి అధ్యక్షులు ప్రారంభించి ప్రసంగించారు. తొలిమెట్టు కార్యక్రమంలో భాగంగా టిఎల్‌ఎం మేళాను నిర్వహించడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో ఆయా గ్రామాల్లోని ప్రభుత్వ పాఠశాలలవారు 250 ఉపకరణాలను ప్రదర్శించగా 20ఉపకరణాలు జిల్లా స్థాయికి ఎంపిక చేసినట్లు వివరించారు. కార్యక్రమంలో రైతు బంధు సమితి మండల అధ్యక్షులు గడీల శ్రీనివాస్‌రెడ్డి, సర్పంచ్ గురుమూర్తిగౌడ్, ఎంపిటిసి సభ్యులు ఆకుల శ్రీనివాస్, కో-ఆప్షన్ సభ్యులు గౌస్, మండల నోడల్ అధికారి అంజాగౌడ్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు హరిసింగ్, ప్రతాప్‌రెడ్డి, కోత్తూరి రాజయ్య, పిఆర్‌టియు సంఘం అధ్యక్షులు మాధవరెడ్డి, ప్రధాన కార్యదర్శి రాజు, రాష్ట్ర కార్యవర్గసభ్యులు కొత్తూరి రాజయ్య,కృష్ణమూర్తి, సిహెచ్ కిషన్, అంజనాచారి, వెంకటరామిరెడ్డి, ఏపి టిఎఫ్ నాయకులు బాలరాజు, హీరాలాల్, ఎస్‌టియు నాయకులు ఎల్లం బాలమల్లేశ్, తపస్ నాయ కులు సిద్దు, నరేందర్, రాజశేఖర్, మార్గం రాజు తదితరులు పాల్గొన్నారు.



తహసీల్దార్‌కు వినతిపత్రం సమర్పిస్తున్న గడిపె మల్లేష్

## ఇళ్ల కేటాయింపులో పేదలకు న్యాయం చేయాలి

### -సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు గడిపె మల్లేష్

**హుస్నాబాద్, డిసెంబరు 28, ప్రభాతవార్త :** డబుల్‌బెడ్‌రూం ఇళ్ల లబ్ధిదారుల ఎంపిక విషయంలో అవకతవకలు వస్తున్న నేపథ్యంలో అందరూ ఫిర్యాదులు ఇచ్చేందుకు మరో పదిరోజుల పాటు అవకాశం ఇవ్వాలని తహసీల్దార్ గియాస్‌ఉన్నీసాబేగంకు సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు గడిపె మల్లేష్ వినతిపత్రంలో విజ్ఞప్తి చేశారు. ఈ విషయంలో తప్పుడుగా సర్వేచేసిన అధికారులపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని కోరారు. అర్హులైన పేదలకు న్యాయం జరిగేలా చూడాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో రైతు సంఘం పట్టణ కార్యదర్శి కాలువల ఎల్లయ్య, జిల్లా కౌన్సిల్ సభ్యులు అయిలేని సంజీవరెడ్డి, నాయకులు అయిలేని మల్లారెడ్డి, ఎండి అక్బర్ ఉన్నారు.

## బలహీన వర్గాల కోసం పనిచేసిన పార్టీ కాంగ్రెస్

**అక్కన్నపేట, డిసెంబరు 28, ప్రభాతవార్త :** బలహీన వర్గాల సంక్షేమం కోసం పాటు పడిన పార్టీ కాంగ్రెస్ పార్టీ అని ఆ పార్టీ మండల అధ్యక్షుడు జంగపల్లి ఐలయ్య అన్నారు.బుధవారం పార్టీ 138వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మండల కేంద్రంలో పార్టీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ హయాంలో వ్యవసాయానికి ఉచిత కరెంట్, రైతులకు రుణమాఫీ, 108 లాంటి పథకాలు తీసుకొచ్చిన ఘనత కాంగ్రెస్ పార్టీదన్నారు. కార్యక్రమంలో యవజన కాంగ్రెస్ అధ్యక్షుడు పాంద్రాల దామోదర్, అక్కన్నపేట మండల టౌన్ అధ్యక్షుడు లింగమూర్తి, యూత్ అధ్యక్షుడు రాజు, గుగులోతు రాంబాబు, పర్శరాములు, రాజేష్, అక్బర్, రవి, లాటు, మల్లారెడ్డి, ఎల్లయ్య,రాజు, సమ్మయ్య,సారయ్య,అజయ్ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఐలయ్య



ఫక్రొద్దీన్ సన్మానిస్తున్న ప్రజాప్రతినిధులు, పార్టీ శ్రేణులు

## అన్ని వర్గాల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

### మున్సిపల్ మాజీ చైర్మన్ కడవెర్గు రాజనర్సు

**సిద్దిపేట రూరల్, డిసెంబర్ 28, ప్రభాతవార్త :** బిఆర్ఎస్ సర్కారు అధికారంలోకి వచ్చిన నాటి నుంచి నేటీ వరకు అన్ని వర్గాల సంక్షేమంతో పాటు రాష్ట్ర అభివృద్దే ధ్యేయంగా ముందుకు సాగుతుందని మున్సిపల్ మాజీ చైర్మన్, సీనియర్ నాయకులు కడవెర్గు రాజనర్సు అన్నారు. బిఆర్ ఎస్ మైనార్టీ సెల్ విభాగం జిల్లా అధ్యక్షుడిగా నియమితులైన ఫక్రొద్దీన్‌ను బుధవారం అయన ప్రజాప్రతినిధులు, పార్టీ శ్రేణులతో కలిసి అభినందించి శాలువాలతో ఘనంగా సత్కరించారు. అనంతరం అయన మాట్లాడుతూ జిల్లాలో ముస్లిం మైనార్టీలను కలుపుకొని పార్టీని మరింత బలోపేతం చేయడంతోపాటు మంత్రి హరీష్‌రావుకు మంచి పేరు తేవాలన్నారు. జిల్లా లో మంత్రి హరీష్‌రావు మైనార్టీల సంక్షేమానికి కృషిచేస్తున్నారని తెలిపారు. మైనార్టీల సంక్షేమానికి సిఎం కెసిఆర్ నాయకత్వంలో అమలు చేస్తున్న పథకాలను అర్హులకు అందేలా చూడాలన్నారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు కలకుంట్ల మల్లికార్జున్, సద్ది నాగరాజురెడ్డి, నాయకం లక్ష్మణ్, కో-అప్షన్ సభ్యులు సయ్యద్, పార్టీ నాయకులు వంగ తిరుమల్‌రెడ్డి, బాబుజానీ, బాబా, మోయిజ్, అల్లం ఎల్లం, బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

## పంట పొలాలను పరిశీలించిన ఏఓ, ఏరువాక శాస్త్రవేత్త

**మర్కుక్, డిసెంబర్ 28 (ప్రభాతవార్త):** మండల పరిధిలోని పలు గ్రామాల్లో బుధవారం మండల వ్యవసాయాధికారి నాగేందర్‌రెడ్డి, ఏరువాక శాస్త్రవేత్త విజయ్‌లు అధిక సాంద్రత పద్ధతి ద్వారా సాగుచేసిన పత్తి పంట పొలాలను క్షేత్రస్థాయిలో సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత వానాకాలంలో అధిక సాంద్రత పద్ధతిలో పత్తి పంట సాగుచేసిన రైతులకు మంచి దిగుబడులు వచ్చాయని తెలిపారు. ఈ పద్ధతి ద్వారా రైతులు పత్తి పంట సాగు చేసుకోవాలని సూచించారు. అలాగే ప్రభుత్వం సబ్సిడీపై అందిస్తున్న ఆయిల్‌ఫామ్ తోటలపై మొగ్గు చూపాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణాధికారి విష్ణువర్ధన్, రైతులు పాల్గొన్నారు.

# అభివృద్ధికి నిధులు తేకుంటే పదవికి రాజీనామా చేయి

**కొండపాక, డిసెంబర్ 28, ప్రభాతవార్త**

సిఎం కేసీఆర్ నియోజకవర్గంలోని ఉమ్మడి కొండపాక మండలం అభివృద్ధికి నిధులుతేకుంటే ఎంపిపి ర్యాగల్ల సుగుణ తన పదవికి రాజీనామా చేయాలని సర్వసభ్య సమావేశంలో ఎంపిటీసీలు, సర్పంచ్‌లు డిమాండ్‌చేశారు. బుధవారం రైతువేదికలో ఎంపిపి సుగుణ అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎంపిటిసీ, సర్పంచ్ మాట్లాడుతూ తెలంగాణ కోసం ప్రాణాలకు తెగించి పోరాడిన కొండపాక ఉద్యమంలో ముందు వరసలో ఉండగా సీఎం కేసీఆర్ నియోజకవర్గంలో ఉన్నా అభివృద్ధిలో శూన్యం అని ఎంపిపి సుగుణ, ఎంపిడిఒ రాంరెడ్డిపై ఎంపిటీసీల మండల ఫోరం అధ్యక్షుడు చింతల సాయిబాబా, సిర్సనగండ్ల సర్పంచ్ గూడెం లక్ష్మారెడ్డి మండిపడ్డారు.గ్రామాల అభివృద్ధికి నిధులురాక ప్రజలకు సమాదానం చెప్పలేక ముఖం చాటేయాల్సి వస్తుందని ప్రజాప్రతినిధులు ఆవేదన వ్యక్తం చేశారు. ఎంపిడిఒ నిర్లక్ష్య దొరనివల్లనే కింది స్థాయి అధికారులు ప్రజాప్రతినిధులు, ప్రజలు అడిగినా సమాచారం ఇవ్వకుండా వారి ఇష్టం వచ్చినట్లు వ్యవహరిస్తున్నరని అగ్రహించారు. మేమందరం ఎన్నుకుంటేనే మీరు అక్కడ స్టేజిపై కూర్చున్నరని మేం తలుచుకుంటే గద్దె దించగలమని ఎంపిపిని హెచ్చరిచారు. సీఎం నియోజకవర్గంలోనే పరిస్థితి ఇలాఉంటే రాష్ట్రంఅంతా ఎలా ఉంటుందో ఊహించుకోవచ్చున్నారు. చేసిన పనులకు బిల్లులు రాక ఎంతో ఇబ్బంది పడుతున్న మా బాధల్ని పట్టించుకునేవారే కరువయ్యారని ఎద్దేవా చేశారు. వచ్చే ఎన్నికల్లో ప్రజలవద్దకు వెళ్లి ఏమి సమాధానం చెప్పాలన్నారు. అధికార పార్టీలో ఉండి ఇబ్బందులు పడడం ఎమిటని ప్రశ్నించారు. దుద్దెడ, బందారం, అంకిరెడ్డి పల్లి, దర్గా గ్రామాలకు కాళేశ్వరం ప్రాజెక్ట్ ద్వారా చెరువులు నింపాలని అధికారులను, ప్రజాప్రతినిధులను ఎన్నిసార్లు కోరిన పాటించుకునేవారు లేరన్నారు. పంచాయతీ కార్యదర్శులు ఇష్టం వచ్చినట్లు వ్యవహరిస్తున్నరని అగ్రహం వ్యక్తం చేశారు. బిఆర్ ఎస్ ప్రభుత్వంలో ఎంపిటిసీలకు కనీస గౌరవం లేకుండా పోయిందన్నారు. విద్యుత్ శాఖ అధికారులు సక్రమంగా పని చేయడం లేదని సభ దృష్టికి తెచ్చారు. కాళేశ్వరం నుండి సాగునీరు ఏఏ గ్రామాలకు రావడంలేదో తెలుసుకొని ఇరిగేషన్ అధికారులు చర్యలు తీసుకొవాలని మండల రైతు బందు సమితి కోఆర్డినేటర్ ర్యాగల్ల దుర్గయ్య సూచించారు. దర్గా గ్రామంలో నిర్మించిన వైకుంఠదామంకు డిడి కట్టిన విద్యుత్ సరఫరా చేయడంలో అధికారుల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నరని సర ్పంచ్ శ్రీనివాస్ మండిపడ్డారు. ఎంపిపి,ఎంపిడిఒ పర్యవేక్షణ లోపంతో అంగన్‌వాడి టీచర్లు అలస్యంగా వస్తున్నరని తెలిపారు.

అంతకుముందు కళ్యాణలక్ష్మి, షాదిముబారక్ చెక్కులను లబ్దిదారులకు అందించారు. కార్యక్రమంలో వైస్ ఎంపిపి, ఎంపిటీసీల ఫోరం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ దేవి రవీందర్, తహసీల్దార్ రామేశ్వర్, సర్పంచ్‌ల ఫోరం జిల్లా అధ్యక్షుడు మహదేవ్ గౌడ్, ఎంపిటిసి ఖమ్మంపల్లి యాదగిరి, సర్పంచ్ చిట్టి మాధురి, మండలంలోని వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపిటీసీలు, వివిధ శాఖాల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఎంపిపి సుగుణను నిలదీసిన ఎంపిటిసిల ఫోరం అధ్యక్షుడు



మాట్లాడుతున్న దుర్గయ్య

## నారుమడిలో సస్యరక్షణ చర్యలు తీసుకోవాలి: ఎవో

**రామాయంపేట, డిసెంబర్ 28, ప్రభాతవార్త :** నారుమడిలో సస్యరక్షణ చర్యలుతీసుకోవాలని మండల వ్యవసాయాధికారి రాజ్‌నారాయణ అన్నారు. బుధవారం ఆయన కోనాపూర్ గ్రామంలో నారుమడి పెంపకంలో తీసుకోవాల్సి న జాగ్రత్తలు, సస్యరక్షణ చర్యలు గూర్చి రైతులకు వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రామాయంపేట మండల వ్యాప్తంగా 10 వేల ఎకరాల్లో వరి సాగయ్యే అవకాశముందన్నారు. ఇప్పటివరకు 9200 ఎకరాలకు సరిపడా వరి నార్లు రైతులు పోసుకోవడం జరిగిందన్నారు. ఆకు చివర్లో ఎరుపు రంగు మచ్చలు, ఇటుక రంగు వర్ణంలో కొనలు ఎండిపోతున్నాయని ఇవి చలి ప్రభావం వల్ల పలు సూక్ష్మపోషకాల లోపాలతో పాటుగా జింకు లోపం అక్కడక్కడా అగ్గి తెగులు గమనించడం జరిగిందన్నారు. సూక్ష్మ పోషకాల నివారణకు ఫార్ములా-4, ఫార్ములా-6 అనే పోషకమును లీటర్ నిటికి ఐదు గ్రాముల చొప్పున కలిపి పిచికారి చేయవలసి ఉంటుందన్నారు. జింక్ లోప నివారణకు జింక్ సల్ఫేట్ లేదా జింక్ ఆక్సైడ్ రెండు మిల్లీ లీటర్లు నీటికి కలిపి పిచికారి చేసుకున్నట్లైతే జింకు లోపాన్ని నివారించవచ్చని, అగ్గి తెగులు నివారణకు కార్బన్డిజం లేదా ట్రైసైక్లోజోల్ 1 గ్రాము లీటర్ నీటికికలిపి పిచికారి చేసుకోవాలని, కాండంతో తొలుచు పురుగు నివారణకు నారుమడి లోనే ఒక కేజీ కార్బో ఫ్యూరాన్ 3జి గుళికలను వాడాల్సి ఉంటుందన్నారు. చలి ప్రభావం నుండి నారుమడిని రక్షించుకోవడానికి సాయంత్రం వేళలో నీటిని తీసివేసి ఉదయాన్నే వెచ్చటి బోర్ నీటిని పెట్టినట్లైతే, అదేవిధంగా మంచు ప్రభావం వారినాడుపై నేరుగా పడకుండా పరదాలు కప్పుకొని సంరక్షంచుకోవాలన్నారు. రెండు నుంచి నాలుగు కేజీల వానపాముల ఎరువులు వాడాలని, నారుమడికి రెండు కేజీల డిఎపి, ఒక కేజీ పొటాషియం అందించాల్సి ఉంటుందన్నారు. భాస్వరం ఎరువుల వాడకం తగ్గించడానికి భాస్వరం కరిగించే జీవన ఎరువులు వాడాల్సి ఉంటుందని తెలిపారు.

## ఎంపిని విమర్శించే స్థాయి రఘునందన్‌రావుకు లేదు :

### బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు రమణాగౌడ్

**శివ్వంపేట, డిసెంబర్ 28 ప్రభాతవార్త:** ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డిని విమర్శించే స్థాయి దుబ్బాక ఎమ్మెల్యే రఘునందన్‌రావుకు లేదని, స్థాయిని మించి తప్పుడుగా విమర్శిస్తే తప్పకుండా నిలదీస్తామని బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు వై. రమణాగౌడ్ బుధవారం శివ్వంపేటలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో స్పష్టం చేశారు. నీచ సంస్కృతికి నిదర్శనంగా పేరుగాంచిన రఘునందన్‌రావుకు చిల్లర రాజకీయాలు చేయడం అలవాటే అని ఆయన ఆరోపించారు. ముఖ్యమంత్రి నాయకత్వంలో ఎంపీగా ఉన్న ప్రభాకర్‌రెడ్డివల్ల ఆయన నియోజకవర్గంలో ఎనలేని అభివృద్ధి కార్యక్రమాలు జరిగాయని, ఇవన్నీ తెలియకుండా తప్పుడుగా ఆరోపణలు చేయడం విడ్డూరంగా ఉందన్నారు. తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించిన తరువాత తెలంగాణ ప్రాంతం అన్నిరంగాల్లో అభివృద్ధి సాధించిందని రమణాగౌడ్ గుర్తు చేశారు. అధికార పార్టీ ప్రజాప్రతినిధులు జోలికివస్తే ఊరుకునే ప్రసక్తే లేదని ఆయన హెచ్చరించారు. మరో 20 సంవత్సరాలు రాష్ట్రంలో కేసీఆర్ నాయకత్వంలోనే ప్రభుత్వం ఉంటుందనే విషయాన్ని బీజేపీ నాయకులు గుర్తుంచుకోవాలన్నారు. మెదక్ ఎంపీ కేపీఆర్, నర్సాపూర్ ఎమ్మెల్యే మదన్‌రెడ్డిల నాయకత్వంలో అందరినీ కలుపుకొని ముందుకు వెళ్తున్నామని రమణాగౌడ్ అన్నారు.

## నేడు ఇంటింటి సర్వే

**చిన్నశంకరంపేట, డిసెంబర్ 28, ప్రభాతవార్త:** నేడు(గురువారం) పట్టణంలో భోదకాలు నివారణ చర్యల్లో భాగంగా రాత్రి 8 గంటల నుండి 11.30 వరకు ఇంటింటి సర్వే చేపట్టి రక్తనమూనాలను సేకరించనున్నట్లు మండల వైద్యాధికారి వినెయ్ బుధవారం ఓ ప్రకటణలో తెలిపారు. రక్త నమూనాలాను జిల్లాలోని ల్యాబ్‌కు పంపి, నివేదికల అనంతరం బోదకాలు రోగులకు చికిత్స అందించనున్నట్లు ఆయన తెలిపారు.

## విద్యార్థి రాకేష్ కుటుంబాన్ని ఆదుకుంటాం : ఎమ్మెల్యే



రాకేష్ తల్లిదండ్రులను పరామర్శిస్తున్న ఎమ్మెల్యే మదన్‌రెడ్డి

**కొల్చారం, డిసెంబర్ 28 ప్రభాతవార్త:** విహారయాత్రకు వెళ్లి కర్ణాటకలోని బళ్లారిలో ప్రమాదవశాత్తు నీట మునిగి మృతి చెందిన అప్పాజిపల్లి గ్రామానికి చెందిన విద్యార్థి పిచ్చకుంట్ల రాకేష్ కుటుంబాన్ని ప్రభుత్వపరంగా ఆదుకుంటామని నర్సాపూర్ ఎమ్మెల్యే చిలుముల మదన్‌రెడ్డి అన్నారు. కొల్చారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నుంచి ఈ నెల 23వ తేదీన విద్యార్థులు, ఉపాధ్యాయులు విజ్ఞాన విహారయాత్రకు బయలుదేరి వెళ్లారు. విహారయాత్ర ముగించుకొని తిరుగు ప్రయాణంలో కాలకృత్యాలు తీర్చుకునేందుకు నీటి కాలువలోకి వెళ్లిన విద్యార్థి రాకేష్ ప్రమాదవశాత్తు నీటి మునిగి మృతి చెందాడు. మృతదేహం బుధవారం ఉదయం స్వగ్రామం అప్పాజిపల్లి చేరుకోవడంతో, ఎమ్మెల్యే మదన్‌రెడ్డి వెళ్లి పార్థివ దేహానికి నివాళులర్పించి, తల్లిదండ్రులు ఆగమయ్య, అనసూయలను పరామర్శించారు. రూ. 25 వేల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన ఘటనకు కారణమైన ఉపాధ్యాయులు రూ. 4 లక్షలు మృతుడు విద్యార్థి రాకేష్ తల్లిదండ్రులకు ఇవ్వాలని ఆదేశించారు. జిల్లా కలెక్టర్ హరీష్‌తో ఫోన్‌లో మాట్లాడి మృతుడు విద్యార్థి రాకేష్ అన్న సాయికుమార్‌కు ఔట్ సోర్సింగ్‌లో ఉద్యోగం ఇవ్వాలని సూచించారు. ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి ఆర్థిక సహాయం అందజేస్తామన్నారు. డబుల్ బెడ్‌రూం ఇళ్లు సైతం అందజేస్తామన్నారు. పాఠశాల వద్ద, మృతుని స్వగృహం వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా కొల్చారం ఎస్ఐ సార శ్రీనివాస్‌గౌడ్ భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ సైదులు, మెదక్ రూరల్ సీఐ విజయ్‌కుమార్, మండల విద్యాధికారి నీలకంఠం, బీఆర్ఎస్ జిల్లా నాయకులు శ్రీధర్‌గుప్త, మెదక్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సావిత్రిరెడ్డి, బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు గౌరీశంకర్, మాజీ జెడ్పీటీసీ పాశం శ్రీనివాస్‌రెడ్డి, నాయకులు కాశీనాథ్, చలం యాదగిరి, నింగోళ్ల చెన్నయ్య, ఏడుపాయల డైరెక్టర్ కొమ్ముల యాదాగౌడ్, ఆత్మ కమిటీ వైస్ చైర్మన్ దేవన్నగారి శేఖర్, కారోబార్ వడ్ల ప్రభాకర్, ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, సొసైటీ చైర్మన్లు పాల్గొన్నారు.

## నర్సింహారెడ్డిని పరామర్శించిన ప్రతాప్‌రెడ్డి

**వర్గల్, డిసెంబర్ 28 (ప్రభాతవార్త):** వర్గల్ మండలం నెంటూర్ గ్రామానికి చెందిన సీనియర్ నాయకుడు, రాజకీయ వ్యవహారాల కమిటీ అధ్యక్షుడు కన్నెబోయిన నర్సింహారెడ్డి కొన్ని రోజులుగా కిడ్నీల వ్యాధితో బాధపడుతూ ఆర్‌విఎం ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. ఈ విషయం తెలుసుకున్న రాష్ట్ర ఎఫ్‌డిసి చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి బుధవారం ఆర్‌విఎం ఆసుపత్రికి వెళ్ళి నర్సింహ్మారెడ్డిని పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. నర్సింహ్మారెడ్డికి మెరుగైన వైద్యం అందించాలని ఆర్‌విఎం వైద్యులను కోరారు. నర్సింహ్మారెడ్డి కుటుంబానికి ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. వారివెంట ఎంపిటిసి షాదుల్లా, బిఆర్ఎస్ గ్రామ కమిటీ అధ్యక్షుడు కనకరాజు తదితరులు ఉన్నారు.



ఆర్‌విఎం ఆసుపత్రిలో నర్సింహారెడ్డిని పరామర్శిస్తున్న ప్రతాప్‌రెడ్డి

## ఉరేసుకుని వ్యక్తి ఆత్మహత్య

**పెద్దశంకరంపేట, డిసెంబర్ 28 ప్రభాతవార్త:** కుటుంబ కలహాలతో జీవితంపై విరక్తి చెంది నివాసంలోనే ఉరేసుకొని వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న సంఘటన పెద్దశంకరంపేటలో బుధవారం తెల్లవారు జామున జరిగింది. ఎస్ఐ బాలరాజ్ కథనం ప్రకారం.. పట్టణానికి చెందిన జంగం చంద్రశేఖర్ (40) కుటుంబ కలహాలతో తన నివాసంలోనే బుధవారం తెల్లవారు జామున ఉరి వేసుకున్నట్లు తెలిపారు. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని జోగిపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మృతుని భార్య రేణుక ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## వాలీబాల్ టోర్నీ పోస్టర్ విడుదల



పోస్టర్ ఆవిష్కరిస్తున్న ఎగిరిశెట్టి సత్యం

**ఆమనగల్లు, డిసెంబర్28, ప్రభాతవార్త:**
ఆమనగల్లు మండలం శెట్టిపల్లి గ్రామంలో నిర్వహించతలపెట్టిన 3వ ఓపెన్ టు ఆల్ వాలీబాల్ టోర్నమెంట్‌ను ప్రచార పోస్టర్ గ్రామ సర్పంచ్ ఎగిరిశెట్టి గోదాదేవిసత్యం బుధవారం ఆవిష్కరించారు. జనవరి 28 నుండి 30వరకు జరగనున్న టోర్నమెంట్‌ను శెట్టిపల్లి గ్రామంలో నిర్వహిస్తున్నారు. ఈసంధ ర్భంగా ఎగిరిశెట్టి సత్యం టోర్ని వివరాలను వెళ్ళడిస్తూ ఓపెన్ టూ ఆల్ విభాగంలో మూడు విభాగాలలో మ్యాచ్‌లు ఉంటాయని, పురుషులు, బాలికలు, విద్యార్థులకు వేరువేరుగా మ్యాచ్‌లు ఉంటాయని చెప్పారు. పురు షుల విభాగంలో మొదటి బహుమతి క్రింద రూ. 20,116, రెండవ బ హుమతి రూ. 10,116, మూడవ బహుమతి రూ. 5116 నగదు, బాలికల విభాగంలో కూడా మొదటి బహుమతి రూ. 10116, ద్వితీయ బహుమతి రూ. 6116, తృతీయ బహుమతి రూ. 4116, నాల్గవ బహుమతి రూ. 3116 నగదును అందిస్తామని, అలాగే విద్యార్థులు బాలబాలికల విభా గంలో విజేతలకు మొదటి బహుమతి రూ. 4,116, ద్వితీయ బహుమతి రూ. 3,116, తృతీయ బహుమతి రూ. 2,116, నాల్గవ బహుమతి రూ. 1,116 నగదుతోపాటు షీల్డులు అందిస్తామని వివరించారు. మొదటి రెండు టోర్నిలకు విశేష స్పందన వచ్చిందని అదే స్ఫూర్తితో ఈదఫా టోర్నిని మరింతగా తీర్చిదిద్దుతున్నట్లు ఆయన వివరించారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ వెంకటయ్య, వార్డు మెంబర్, స్వప్న మల్లేశ్, కుమార్, శెట్టిపల్లి ఎల్లయ్య, శెట్టిపల్లి వెంకటయ్య, కొమ్ము మధు, శెట్టిపల్లి జంగయ్య, రామకృష్ణ తది తరులు పాల్గొన్నారు.

## వైభవంగా తుల్జాభవాని దసరా ఉత్సవాలు



తుల్జాభవాని దసరా ఉత్సవాలలో పాల్గొన్న ప్రజలు

**బొంరాస్‌పేట్, డిసెంబర్28, ప్రభాతవార్త :**
బొంరాస్‌పేట్ మండల పరిధిలోని బొట్లోనితాండ గ్రామపంచాయతీ పరిధిలోని దేవులానాయక్‌తాండలో తుల్జాభవాని దసరా పండుగా ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. బంజారాల సంస్కృతి సంప్రదాయం, కట్టుబాట్లతో వైవిధ్య భరితంగా తుల్జాభవాని మాతకు తమ పద్దతిలో బుధవారం నాడు పూజలను నిర్వహించారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు నేహ్రూ నాయ క్, ఉపసర్పంచ్ సూర్యనాయక్, ఆలయ చైర్మన్ పందరి, ఉపాధ్యాక్షులు శంకర్ నాయక్, తులసిరామ్ నాయక్, బలరాం, సంతోష్, తాంప్రజలు పాల్గొన్నారు.

## ప్రజల సహకారంతోనే మున్సిపాలిటీ ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతా : చైర్మన్ చంద్రారెడ్డి

-మున్సిపాలిటీలో అభివృద్ధి పనులకు భూమిపూజ

**నాగారం డిసెంబర్28, ప్రభాతవార్త :**
ప్రజల సహకారంతోనే నాగారం మున్సిపాలిటీని ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతానని మున్సిపల్ చైర్మన్ కౌకుంట్ల చంద్రారెడ్డి అన్నారు. నాగారం పురపాలక సంఘం పరిధిలోని పలు అభివృద్ధి కార్యక్రమాలకు అధికారులతో కలిసి నాయకులు శ్రీకారం చుట్టారు. బుధవారం 13వ. వార్డు భవాని నగర్‌లో మున్సిపల్ సాధారణ నిధుల నుండి సుమారు 14లక్షలతో డ్రైనేజీ సిసి రోడ్డు పనులు 15వ. వార్డు ఈస్ట్ గాంధీలో హెచ్ఎండిఎ నిధుల 10లక్షల రూపాయలతో సిసి రోడ్డు నిర్మాణ పనులకు చైర్మన్ కౌకుట్ల చంద్రారెడ్డి భూమిపూజ చేశారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ బండారి మల్లేష్ యాదవ్, కమిషనర్ వాణిరెడ్డి, కౌన్సిలర్ మాదిరెడ్డి వెంకట్ రెడ్డి, కో ఆప్షన్ మెంబర్ ఆదాంషఫి, మున్సిపల్ సిబ్బంది కాలనీ వాసులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డి సహకారంతోనే గ్రామాలు అభివృద్ధి

**పెద్దేముల్, డిసెంబరు 28, ప్రభాతవార్త:**



సీసీ రొడ్డు పనులను ప్రారంభిస్తున్న సర్పంచ్, కోఆప్షన్ సభ్యులు

తాండూరు ఎమ్మెల్యే పైలెట్ రోహిత్‌రెడ్డి సహకారంతోనే గ్రామాలు అభివృద్ధి చెందాయని సర్పంచ్ వీరప్ప అన్నారు. బుధవారం పెద్దేముల్ మండలం గాజీపూర్‌లో యంపీటీసిల ఫోరం రాష్ట్ర ఉపాధ్యాక్షులు వెంకటేష్‌చారీ మండల పరిషత్ నిధుల నుంచి రూ. 5 లక్షలు మంజూరు చేయించిన సీసీ రొడ్డు పనులను కోఆప్షన్ సభ్యులు నసీర్, మాజీ సర్పంచ్ రవికుమార్‌తో కలిసి సర్పంచ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ వీరప్ప మాట్లాడుతూ ఎమ్మెల్యే పైలెట్ హయంలోనే గ్రామాలు కొత్తకళను సంతరించుకున్నాయని అన్నారు. పచ్చదనం పరిశుభ్రతతో పాటు గ్రామాలు అభివృద్ధి పథంలో ముందుకు దూసుకెళుతున్నాయని అన్నారు. నిధులు మంజూరు చేయించిన వెంకటేష్‌చారీకి కృతజ్ఞతలు తెలుపుతు యంపి రంజిత్‌రెడ్డి, ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డి సహకారంతో గ్రామాన్ని మరింత అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళతామని, గ్రామాభివృద్ధిలో ప్రతిఒక్కరు భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో గ్రామస్థులు చంద్రయ్యగౌడ్ పాల్గొన్నారు.

## బాధితులకు అండగా నిలుస్తున్న మనోహర్ రెడ్డి

**చౌడపూర్ డిసెంబర్28, ప్రభాతవార్త :**
మండల పరిధిలోని చాకలపల్లి గ్రామానికి చెందిన చెంచు దేవమ్మ మరణించిన విషయం తెలుసుకొని డిసిసిబి చైర్మన్ బి. మనోహర్ రెడ్డి అందుబాటులో లేకపోయిన బాధిత కుటుంబానికి అంత్యక్రియల ఖర్చుల నిమిత్తం ఐదువేల రూపాయలు ఆర్థిక సహాయాన్ని తన అనుచరులతో బాధితులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ నరసింహులు, బిఎంఆర్ యూత్ ప్రెసిడెంట్ రఘు, తిరుపతయ్య, చెన్నయ్య, అంజయ్య, హనుమంతు, మహిపాల్, తదితరులు పాల్గొన్నారు.

## నేడు కొడంగల్‌లో టిఎల్ఎం మేళా

**కోడంగల్, డిసెంబరు 28, ప్రభాతవార్త :**
బోధనాభ్యాసన ప్రక్రియను మేరుగు పర్చేందుకు నేడు కోడంగల్‌లో మండల స్థాయి బోధనాభ్యసన సామాగ్రి మేళా(టిఎల్ఎం)ను నిర్వహించనున్నట్లు మం డల విద్యాధికారి కె. రాంరెడ్డి తెలిపారు. కోడంగల్‌లోని బాలికల జెడ్‌పిహెచ్ఎస్ పాఠశాలలో నిర్వహిచనున్న టిఎల్ఎం మేళాకు మండలంలోని అన్ని ప్రాథమిక స్థాయి, ప్రాథమికోన్నత స్థాయి ఉపాధ్యాయులు ప్రతి పాఠశాల నుండి తెలుగు, ఇంగ్లీష్, గణితం, పరిసరాల విజ్ఞానం విషయాలకు సంబం ధించి టిఎల్ఎం ప్రదర్శినలు తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నోడల్ అధికారి మారుతి నారాయణ, మండలంలోని వివిధ పాఠశా లల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ హయాంలోనే దేశాభివృద్ధి

### పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో నేతలు



పార్టీ జెండాను ఆవిష్కరిస్తున్న కాంగ్రెస్ నాయకులు

**సిద్దిపేట రూరల్, డిసెంబర్ 28, ప్రభాతవార్త :**
దేశంలో, ఉమ్మడి రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నంతకాలం అభివృద్ధి జరగడంతో పాటు పేదలకు సంక్షేమ ఫలాలు అందాయని కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు ఎండి ఇమామ్(అత్తు), డిసిసి ఒబిసి సెల్ అధ్యక్షులు డాక్టర్ లక్కరసు సూర్య చంద్రవర్మ, డిసిసి ఎస్సీ సెల్ చైర్మన్ బొమ్మల యాదగిరి, నాయకులు దేవులపల్లి యాదగిరి, నాయిని నర్సింహారెడ్డి అన్నారు. బుధవారం కాంగ్రెస్ పార్టీ 138వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించి ముస్తాబాద్ చౌరస్తాలోని స్వర్గీయ మాజీ ప్రధాని ఇందిరాగాంధీ విగ్రహం ఎదుట పార్టీ జెండాను ఆవిష్కరించి మాట్లాడారు. రాబోయే రోజుల్లో దేశంలో, రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి తీరుతుందన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తేనే అన్ని వర్గాల ప్రజలకు న్యాయం జరుగుతుందని తెలిపారు. దేశ అభివృద్ధి, పేదల సంక్షేమానికి పాటుపాడాల్సిన కేంద్రంలోని బిజెపిసర్కారు ఆదాని, అంబానీల సంక్షేమం కోసం పనిచేస్తుందన్నారు. ఏఐసీసీ నాయ కులు రాహుల్ గాంధీ చేపట్టిన జోడోయాత్రకు చక్కటి స్పందన లభిస్తుందని దేశంలో, రాష్ట్రంలో ప్రజలు మార్పు కోరుకుంటున్నారని తెలిపారు. పార్టీని మరింత బలోపేతం చేస్తూ అధికారంలోకి రావడమే లక్ష్యంగా ముందుకు సాగుదామన్నారు. రాష్ట్రంలో బిఆర్ఎస్ సర్కారు పూర్తిగా ప్రజావ్యతిరేక విధానాలను అవలంభిస్తుందన్నారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు లక్ష్మీ, అంజయ్య, గణేష్, రాములు, బిక్షపతి, రాజు, పద్మ, ఫయాజ్, అనిల్, కనకరాజు, రఘుపతి, గయాసుద్దీన్ పాల్గొన్నారు.

**బెజ్జంకిలో...**
కాంగ్రెస్ పార్టీ 138వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా బెజ్జంకిలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ముక్కిస రత్నాకర్‌రెడ్డి ఆధ్వ ర్యంలో పార్టీజెండాను ఆవిష్కరించారు. కార్యక్రమం లో పార్టీ నాయకులు శానగొండ శ్రావణ్, మానాల రవి, దోనె వెంకటేశ్వరావు, వడ్లూరి పర్శరాములు, నరేందర్‌రెడ్డి, శేఖర్‌గౌడ్, కుమార్, చందు, నవీన్, ఉపేందర్, రాజేందర్, హరీష్ పాల్గొన్నారు.

# టిఎల్ఎం మేళా అదుర్స్ .!

- ఉపాధ్యాయుల కృషి అభినందనీయం
- మున్సిపల్ చైర్‌పర్సన్ స్వప్న



బోధన అభ్యాస సామాగ్రిని పరిశీలిస్తున్న చైర్‌పర్సన్

**తాండూరు, డిసెంబరు 28, ప్రభాతవార్త :**
ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల బోధనాభ్యాసన ప్రక్రియను అహ్లాదకరంగా మార్చేందుకు నిర్వహిస్తున్న (టీఎల్ఎం) టీచింగ్ లెర్నింగ్ మెటీరియల్ మేళా అదుర్స్ అనిపించింది. వికారాబాద్ జిల్లా తాండూరులోని ప్రభుత్వ నెం.1 పాఠశాలలో బుధవారం తాండూరు మండల పరిధిలోని ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులకు టీఎల్ఎం మేళాను నిర్వహించారు. ఇందులో భాగంగా ఉపాధ్యాయులు తమ పాఠశాలలో విద్యార్థులకు సులభతరంగా భోదించేందకు ఏర్పాటు చేసుకున్న బోధన సామగ్రిని ప్రదర్శించారు. తాండూరు మండల విద్యాధికారి వెంకటయ్యగౌడ్ పర్యవేక్షణలో మండల పరిధిలోని వివిద పాఠశాలల ఉపాధ్యాయులు తయారుచేసుకున్న బోధన అభ్యాసన సామాగ్రిని అద్భుతంగా ప్రదర్శించారు. మున్సిపల్ చైర్‌పర్సన్ తాటికొండ స్వప్నతో పాటు పలువురు ప్రజాప్రతినిధులు సదర్శించారు. ఉపాధ్యాయులు తయారుచేసిన అభ్యాసన సామాగ్రిని పరిశీలించారు. ఆయా పాఠశాలల ఉపాధ్యాయులతో టీఎల్ఎంతో విద్యార్థులకు కనీస అభ్యాసన సామర్థ్యాలను ఏవిధంగా పెంచేందకు కృషి చేస్తున్నారనే విషయంపై అడిగి తెలిసుకున్నారు. ఉపాధ్యాయులు ప్రదర్శించిన విద్యార్థుల బోధన సామాగ్రి, బోధన పద్దతిపై సంతృప్తి వ్యక్తం చేస్తూ ఉపాధ్యాయులను అభినందించారు. ఈ సందర్భంగా చైర్‌పర్సన్ మాట్లాడుతూ.. విద్యార్థుల భవిష్యత్తుకు ప్రాథమిక విద్య ఎంతో ముఖ్యమని అన్నారు. విద్యార్థులను తీర్చి దిద్దేందుకు ఉపాధ్యాయులు చేస్తున్న కృషి అభినందనీయమని కొనియాడారు. విద్యాధికారి వెంకటయ్య మాట్లాడుతూ.. విద్య నాణ్యతలో మార్పు తీసుకు వచ్చేందుకు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తొలిమెట్టు కార్యక్రమాన్ని ప్రారంభించిందని తెలిపారు. ఇందులో భాగంగానే ఉపాధ్యాయులు టీఎల్ఎంల ప్రదర్శన ద్వార విద్యార్థులకు సులభతరంగా విద్యాబోధన చేసేందుకు కృషి చేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమం ద్వార విద్యార్థుల అభ్యాసన సామర్థ్యం మరింత మెరుగు పడేందకు అవకాశం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మండల నోడల్ అధికారి మృత్యుంజయ స్వామి, కాంప్లెంక్స్ ప్రధానోపాధ్యాయులు లక్ష్మయ్య, వైద్యనాథ్, ఉపాధ్యాయ సంఘం నేతలు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర ప్రభుత్వ నిధులు పక్కదారి పట్టించడం దుర్మార్గపు చర్య

-బిజెపి మండల అధ్యక్షుడు బందయ్య

**చౌడపూర్ డిసెంబర్28, ప్రభాతవార్త :**
కేంద్ర ప్రభుత్వం ఫైనాన్స్ కమిషన్ ద్వాఆర పంచాయతీలకు విడుదల చేసిన నిధులను, రాష్ట్ర ప్రభుత్వం దారి మళ్లించి నిధులు దుర్వినియోగం చేయడం రాష్ట్ర ప్రభుత్వానికి సిగ్గుచేటు అని మండల బిజెపి అధ్యక్షుడు బందయ్య ధ్వజమెత్తారు. కేంద్ర ప్రభుత్వం నేరుగా సర్పంచ్‌లు, ఉప సర్పంచ్‌లకు బ్యాంక్ ఖాతాలు తీయించి నిధులు ఉపయోగించేలా చర్యలు చేపట్టగా, రాష్ట్ర ప్రభుత్వం డిజిటల్ సంతకాలతో పంచాయతీ అధికారుల వద్ద ఉంచారని రాష్ట్ర ప్రభుత్వ తీరుపై బిజెపి మండల అధ్యక్షుడు బందయ్య 15వ ఆర్థిక సంఘం ద్వారా 300 కోట్ల రూపాయల నిధులు జమ కాగానే సర్పంచ్, ఉప సర్పంచ్‌లకు సంబంధం లేకుండానే వారి డిజిటల్ సంతకాలతో రాష్ట్ర ప్రభుత్వం నిధులను స్వప్రయోజ నాలకు అనుగుణంగా పక్కదారి పట్టించారని ఆందోళన వ్యక్తం చేశారు. ఏ ప్రభు త్వంలో ఇలాంటివి జరగలేదని ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం తీరును మార్చుకొని, కేంద్ర నుంచి వచ్చిన 300 కోట్ల నిధులను సర్పంచ్‌లు ఉప సర్పంచ్ ఖాతాలో జమ చేసి పంచాయతీల అభివృద్ధికి నిధులు ఉపయోగించాలని బందయ్య తెలిపారు.

## కిడ్నీ రోగికి ఆర్థిక సాయం అందజేసిన వడ్ల నందు

**వికారాబాద్, డిసెంబర్ 28, ప్రభాతవార్త:**
గత కొంతకాలంగా కిడ్నీ వ్యాదితో బాధపడుతూ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న కిడ్నీ రోగికి టీఆర్ఎస్ యువ నాయకులు వడ్ల నందు బుధవారం ఆర్థిక సహాయం అందజేశారు. బంట్వారం మండలం సల్బత్తాపూర్ గ్రామానికి చెందిన రాజేందర్‌రెడ్డి కిడ్నీ సమస్యతో నగరంలోని ప్రీతి యూరాలజీ కిడ్నీ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. వైద్యులు అన్ని పరీక్షలు చేసి కిడ్నీ మార్పిడి చేయాలని నిర్ధారించారు. దానికిగాను రూ. 8 లక్షలు ఖర్చు అవుతుందని బాధితుడు రాజేందర్‌రెడ్డి కుటుంబ సభ్యులకు తెలిపారు. ఈ విషయం తెలుసుకున్న వడ్ల నందు ఫౌండేషన్ చైర్మన్ టీఆర్ఎస్ యువ నాయకులు వడ్ల నందు ఆసుపత్రికి చేరుకుని, బాధితుడిని పరామర్శించారు. ఆసుపత్రి యాజమాన్యంతో మాట్లాడి, రూ.2 లక్షలు ఆసుపత్రి ఫీజు తగ్గించడంతో పాటు తన వంతు ఆర్థిక సాయంగా రూ.1.50 లక్షలు అందజేశారు. దీంతో రాజేందర్‌రెడ్డి కుటుంబ సభ్యులు నందుకు కృతజ్ఞతలు తెలిపారు. ఆయన వెంట మాలసోమారం సర్పంచ్ నర్సింహ్మారెడ్డి, నాయకులు ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.



కిడ్నీ మార్పిడి కి ఆర్థిక సాయం అందజేస్తున్న టీఆర్ఎస్ యువ నాయకులు వడ్ల నందు

## అన్నిమతాలకు అండగా బిఆర్ఎస్ ప్రభుత్వం

-ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి



పాస్టర్లకు దుస్తులు పంపిణీ చేస్తున్న రంగారెడ్డి జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు, ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి

**ఇబ్రహీంపట్నం, డిసెంబర్ 28, ప్రభాతవార్త:**
రాష్ట్రంలో అన్ని మతాలకు అండగా బిఆర్ఎస్ ప్రభుత్వం ఉంటుందని రంగారెడ్డి జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు, ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి అన్నారు. ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ కేంద్రంలోని వైష్ణవి గార్డెన్స్‌లో బుదవారం జరిగిన క్రైస్తవుల సమ్మేళనంలో ముఖ్యఅథితిగా ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ప్రవేశ పెడుతున్న పథకాలను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని చెప్పరు. ప్రతి క్రిస్మస్‌కు క్రైస్తవులకు బట్టలు పంపిణీ చేస్తున్న ఘనత రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి కేసిఆర్‌దేనని అన్నారు. క్రైస్తవులకు మున్సిపాలిటీలో ప్రభుత్వం ఐదు ఏకరాల స్థలాన్ని కేటాయించిందని గుర్తు చేశారు. అనంతరం పాస్టర్లకు దుస్తులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో జిల్లా గ్రథాలయ సంస్థ చైర్మన్ సత్తు వెంకటరమణారెడ్డి, నియోజకవర్గ బిఆర్ఎస్ యూవజన విభాగం అధ్యక్షుడు జెర్కోని రాజు, పాస్టర్లు చెరుకూరి రాజు, సుందర్, జైరాజు, కర్ణాకర్, కృస్టాపర్, రవి కుమార్, జయ కుమార్, నానునాయక్, అజయ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## వృద్ధులకు అన్నదానం చేయడం ఎంతో సంతృప్తిగా ఉంది

-లయన్స్ క్లబ్ మెంబర్ లయన్ రమేష్ రాజు

**ఇబ్రహీంపట్నం, డిసెంబర్ 28, ప్రభాతవార్త:**
వృద్ధులకు అన్నదానం చేయడం ఎంతో సంతృప్తిగా ఉందని ఇబ్రహీంపట్నం లయన్స్ క్లబ్ మెంబర్ లయన్ కే.వి రమేష్ రాజు అన్నారు. బుదవవారం మండల కేంద్రంలోని మాత పిత్రుల సేవాసదన్‌లో వృద్ధాశ్రమంలో లయన్ కే.వి రమేష్‌రాజు తన పుట్టిన రోజు సందర్భంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా రమేష్‌రాజు మాట్లాడుతూ సమాజంలో అందరు సేవాభావంతో ఉండాలని తద్వార మానవత విలువలు పెరిగే అవకాశం ఉందన్నారు. అనంతరం వృద్ధులకు చీరలు అందజేశారు. కార్యక్రమంలో అశ్రమం నిర్వాహకులు భాస్కర్ రెడ్డి, మోయిజ్ పాష, కప్పరి చందు, ఇందిరాల రమేష్, వెంకట్‌రాంరెడ్డి, గౌస్ తదితరులు పాల్గొన్నారు.

# పేదల సంక్షేమానికి పాటుపడిన పార్టీ కాంగ్రెస్సే

### పార్టీ ఆవిర్భావ దినోత్సవంలో టిపిసిసి సభ్యులు కేడం లింగమూర్తి

**హుస్నాబాద్, డిసెంబరు 28, ప్రభాతవార్త**
పేద బడుగు బలహీనవర్గాల ప్రజల కోసం అహర్నిశలు పాటుపడిన పార్టీ కాంగ్రెస్ పార్టీనేనని టిపిసిసి సభ్యులు కేడం లింగమూర్తి వ్యాఖ్యానించారు. బుధవారం కాంగ్రెస్ పార్టీ 138వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు హుస్నాబాద్‌లోని అంబేద్కర్ చౌరస్తాలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశానికి స్వాతంత్ర్య ఫలాలు తెచ్చింది కాంగ్రెస్ పార్టీనేనని అన్నారు. అలాగే ఉచిత విద్యుత్, ప్రమాదంలో ఉన్నవారిని ఆదుకనేలా 108 వాహనాన్ని తీసుకువచ్చిన కాంగ్రెస్ పార్టీ ఆనాడు బ్యాంకు ల్లో రైతుల రుణమాఫీతో పాటు భూసంస్కరణలు చేపట్టి బ్యాంకులను జాతీయ కరణ చేసింది కాంగ్రెస్ పార్టీయేనని ఆయన కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉంటేనే అణగారిన పేద బలహీనవర్గాల ప్రజలకు న్యాయం జరిగేలా చేస్తుందని చెప్పారు. కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి, న్యాయవాది చిత్తారి రవీందర్, మాజీ ఎంపిటిసి మహ్మద్‌హసన్, వార్డు మాజీ సభ్యులు మైదం శెట్టి వీరన్న, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బంక చందు, హుస్నాబాద్ మున్సిపల్ ఫ్లోర్‌లీడర్ చిత్తారి పద్మ, కౌన్సిలర్ వల్లపురాజు, పున్న లావణ్య సది, పట్టణ మహిళా అధ్యక్షురాలు బ్లాస్టినా, రాష్ట్ర మహిళా విభాగం ఉపాధ్యక్షురాలు బోనగిరి రజిత, కిసాన్ సెల్ అధ్యక్షులు హనుమాండ్ల శ్రీకాంత్‌రెడ్డి, బిసి సెల్ అధ్యక్షులు పోతుగంటి బాలయ్య, ఎస్టీ సెల్ అధ్యక్షులు భీక్యానాయక్, సీనియర్ నాయకులు వెన్న రాజు, బొంగోని శ్రీనివాస్, బూరుగు కిష్టస్వామి, బోయిని ఎల్లయ్య, గడిపె సింగరి, లక్ష్మారెడ్డి, యూత్ అధ్యక్షులు చెన్నవేణి విద్యాసాగర్, మండల అధ్యక్షులు పోచవేని శ్రీశైలం, ఉపాధ్యక్షులు కమలహాసన్, నగేష్, యూత్ నాయకులు మారుపాక గణేష్, బూరుగు సతీష్, జెల్లా రమేష్, మ్యాదరబోయిన శ్రీకాంత్, విజ్జగిరి అనిల్ కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న కేడం లింగమూర్తి

## దళితుల పట్ల అసభ్యంగా మాట్లాడితే నాలుక చీరేస్తాం

-మాజీ గ్రంథాలయ జిల్లా చైర్మెన్‌పై దళిత ప్రతినిధుల ఆగ్రహం



పోలీస్‌స్టేషన్‌లో పిర్యాదు చేస్తున్న దళిత ప్రతినిధులు

**పెద్దేముల్, డిసెంబరు 28, ప్రభాతవార్త:**
దళితుల పట్ల అసభ్యంగా మాట్లాడితే నాలుక చీరేస్తామని పెద్దేముల్ బిఆర్ఎస్ పార్టీ గ్రామకమిటి అధ్యక్షుడు డివై ప్రసాద్, ప్రధానకార్యదర్శి మామిళ్ళ వెంకట్ హెచ్చరించారు. బుదవారం మండల కేంద్రంలోని బిఆర్ఎస్‌పార్టీ కార్యాలయంలో డివై ప్రసాద్, మామిళ్ళ వెంకటయ్య, అంబెద్కర్ యువజన సంఘం ప్రదానకార్యదర్శి వెంకటయ్య, ఉపాద్యాక్షులు శ్రీనివాస్, సభ్యులు అనిల్‌కుమార్, రమేష్, దస్థప్ప, సుదర్శన్ తదితరులు విలేఖరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యాలాల్ మండలం కోకట్ గ్రామంలో జిల్లా మాజీ గ్రంథాలయ చైర్మెన్ మురళిక్రిష్ణగౌడ్ దళిత జాతిని అవమానపరిచే విధంగా ఒక చాటలో తవుడు పోసి కేసిఆర్ కుక్కలను ఎగబెట్టాడని మాట్లాడిన తీరును వారు ఖండించారు. దళితులను కించపరిచే విధంగా మాట్లాడితే తరిమి తరిమి కొడతామని హెచ్చరించారు. దళితులను అవమాన పరిచే విధంగా మాట్లాడిన మురళిక్రిష్ణగౌడ్‌పై చర్యలు తీసుకోవాలని ఎస్ఐ రవూఫ్‌కు పిర్యాదు చేశారు.

## మృతడి కుటుంబానికి ఆర్థిక సహాయం

**దోమ. డిసెంబర్ 28 ప్రబాతవార్త :**
మండలపరిదిలోని మోత్కూర్ గ్రామములో గ్రామానికి చెందిన సలీం అనారోగ్యంతో మృతి చెందాడు. విషయం తెలుకున్న ఉమ్మడి రంగారెడ్డి జిల్లా డిసిసిబి చైర్మెన్ బుయ్యని మనోహర్‌రెడ్డి అందుబాటులోలేక పోవడంతో జిల్లా గ్రంథాలయ డైరెక్టర్ యాదయ్యగౌడ్ వెళ్ళి కుటుంబసభ్యులను పరమార్శించారు. మనోహర్‌రెడ్డిద్వారా మృతుని అంత్యక్రియలకోసం కుటుంబసభ్యులకు 5000 వేలు నగదు అందజేశారు. ఈ కార్యక్రమములోమైనార్టీ నాయకులు గౌస్, జమీల్, అమీర్ తదితరులు పాల్గోన్నారు. ఇదేవిషయం తెలుసుకున్న వికారాబాద్ జిల్లాకాంగ్రెస్‌పార్టీ అద్యక్షులు రాంమెహన్‌రెడ్డి తాను అందుబా టులో లేక పోవడంతో దోమ మండల కాంగ్రెస్‌పార్టీఅద్యక్షులు విజయకు మార్‌రెడ్డి, సీనియర్ నాయకులు దోమరాంచంద్రారెడ్డి వెళ్ళి కుటుంబసభ్యులను పరమార్శించారు. సలీం అంత్యక్రియల కోసం కుటుంబ సభ్యులకు 5000 వేలు అర్థిక సహాయం అందజేశారు.

## సంతకాలతో బ్యాంకు లావాదేవిలు జరపాలి : మేనేజర్

**దోమ. డిసెంబర్ 28 ప్రబాతవార్త :**
బ్యాంకు ఖాతాదారులు సంతకాలతోనే తావాదేవిలు జరుపుకోవాలని దోమ ఎస్‌బిఐ బ్యాంకు మెనేజర్ శ్రీనివాస్ తెలిపారు. బ్యాంకు బ్యాంకు లావాదేవిలపై ఆర్థిక అక్షరాస్యతపై అవగాహనసమావేశం నిర్వహించారు. ఈసందర్భముగ ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం డిజిటల్ లావాదేవిలు అందుబాటులోకి వచ్చినందున ఖాతాదారులు అక్షరాస్యులుగా ఉండాలని అన్నారు. ఖాతాదారులు బీమా చేయించుకోవాలని, సంవత్సరానికి500 చెల్లిస్తే, పదిలక్షలు, 1000 రూపాయలు చెల్లిస్తే ఇరువైలక్షల రూపాయల ప్రమాదబీమా రూపాయలు కుటుంబసభ్యులకు అందజేయడం జరుగుతుందని తెలిపారు. దోమ సర్పంచ్ రాజిరెడ్డి మాట్లాడుతూ బీమా చెయించుకున్నఖాతాదారులకు బీమా బాండ్లు అందించాలని అన్నారు. ఈకార్యక్రమములో దోమ యంపిటిసి బంగ్ల అనితయాదయ్య, ఉపసర్పంచ్ గోపాల్‌గౌడ్, మిని బ్యాంకు సిబ్బంది సుజాత శేఖర్, వివోలు బ్యాగ్య, మాదవి తదితరులు పాల్గోన్నారు.

## పార్టీ బలోపేతానికి శక్తివంతంగా కృషి చేస్తా : వేణు

-మహిళా మోర్చా నూతన కార్యవర్గం ఎన్నిక

**నాగారం డిసెంబర్28, ప్రభాతవార్త :**
పార్టీ బలోపేతానికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని నాగారం మున్సిపల్ బిజెపి అధ్యక్షుడు బుద్ధవరం వేణుగోపాల్ అన్నారు. నాగారం మున్సిపాలిటీ భారతీయ జనతా పార్టీ మహిళా మోర్చా కొత్త అధ్యక్షుడు మరియు మోర్చా కార్యవర్గ సభ్యులను నియమించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జ్యోతి మహిళా మోర్చా అధ్యక్షురాలు కృష్ణవేణి, ప్రధాన కార్యదర్శిగా శైలజా, అంజలి, కార్యవర్గ సభ్యులు గంగాభవాని, రమా, గాయత్రిలను ఎన్నిక చేయడం జరిగింది. ఈ సందర్భంగా అధ్యక్షుడు బుద్ధవరం వేణుగోపాల్ మాట్లాడుతూ.. మహిళా మోర్చాని మరింత పటిష్టంగా నాగారం మున్సిపాలిటీలో చేసి రానున్న ఎన్నికల్లో అత్యధికంగా మహిళలు పోటి చేసే విధంగా మహిళా మోర్చా కృషి చేయాలన్నారు. కార్యక్రమానికి సీనియర్ నాయకులు బుచ్చి రెడ్డి, మాజీ ఎంపిటిసి సభ్యులు తరిగుప్పల బలరాం, మున్సిపల్ ఇంచార్జ్ రాష్ట్ర ఓబిసి నాయకులు గుండ్ల ఆంజనేయులు గౌడ్, బిజెవైఎం జిల్లా ప్రధాన కార్యద ర్శి జమ్మల మధు, 4వ. వార్డు కౌన్సిలర్ లక్ష్మి వేణుగోపాల్, జిల్లా మహిళా మోర్చా కార్యదర్శి భువనేశ్వరి, కొండబోయిన నాగరాజ్ యాదవ్, రవీందర్ రెడ్డి, కార్యకర్తలు, వేదమోర్చాల అధ్యక్షుడు పాల్గొన్నారు.

## అవినీతి కౌన్సిలర్‌కు హఠావో... మున్సిపల్‌కు బచావో

**మేడ్చల్, డిసెంబర్ 28. ప్రభాతవార్త :**
చైర్మన్ హఠావో మేడ్చల్‌కు బచావో కాదు అవినీతి కౌన్సిలర్‌కు హఠావో మున్సిపల్‌కు బచావో అనె నినాదంతో ముందుకు వెళుతానని మేడ్చల్ మున్సిపల్ చైర్మన్ దీపిక నర్సింహరెడ్డి తిరుగుబాటు కౌన్సిలర్లకు సవాల్ విసిరారు. మున్సిపల్ చైర్మన్, కమిషనర్ వ్యవహారశైలిపై జరుగుతున్న వివాదంలో భాగంగా మూడు రోజుల నుండి స్థానికంగా లేని చైర్మన్ బుధవారం మేడ్చల్‌కు విచ్చేసి మున్సి పల్ కార్యాలయంలో విలేకరు లతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆమె మీడియా తో మాట్లాడుతూ మున్సిపల్ కౌన్సిలర్లు కొంతమం ది తనను కావాలని టార్గెట్ చేసి తమ ఇష్టం వచ్చి నట్లు స్టేట్‌మెంట్లు ఇవ్వడం, నిరసన వ్యక్తం చేయ డం సరికాదని ఘాటుగా స్పందించారు. మేడ్చల్ మున్సిపాలిటీ పరిధిలో తాను చేసిన అక్రమాలు ఎంటో, కౌన్సిలర్లు చూపాలని, తాను వ్యక్తిగతంగా మేడ్చల్‌లోని ఏ వార్డులో కూడ ఎలాంటి అక్రమాల కు పాల్ప డలేదని, అదే విదంగా తన వార్డులో కూడ తాను అక్రమాలు చేసినట్లు నిరూపిస్తే ఎం తకైనా సిద్ధమని అన్నారు. మున్సిపాలిటిలో కొం తమంది కౌన్సిలర్ల అవనీతి ఆగడాలకు అంతం లేకుండా పోయిందని, ఈ విషయాన్ని తనకు తెలిసినా కూడ వారిని ప్రశ్నించలేదని, కాని వారు కావాలని తనపై లేనిపోని ఆరోనలు చేస్తూ రాద్ధాంతం చేస్తున్నారని అన్నారు. ఈ విషయంలో తన కు తీవ్ర మనస్తాపం కలిగిందని, అందు చేతనే తా ను ఒక నిర్ణయానికి వచ్చానని, తనపై వచ్చిన ఆరో పణలను, అధికారులకు కౌన్సిలర్లు చేసిన పిర్యాదు లను ప్రజల సమక్ష్యంలో నివృత్తి చేయడానికి సిద్దం గా ఉన్నానని, మేడ్చల్ నడిబొడ్డులో ప్రజల సమక్ష్యంలో అన్ని రాజకీయ పార్టీల ఆధ్వర్యంలో కౌన్సిలర్లు ముందుకు వస్తే వారు అడిగే ప్రశ్నలకు ప్రతి ఒక్కదానికి సమా దానం చెప్పడానికి సిద్దంగా ఉన్నానని ఆమె స్పష్టం చేశారు. వార్డుల్లో కొంత మంది కౌన్సిలర్ల అవినీతి చిట్టా మొత్తం తన వద్ద ఉందని గ్రామ సభ ఏర్పాటు చేస్తే తనపై ఆరోప నలు చేస్తున్న వారి తప్పులేంటో లేదా తనపై వచ్చిన ఆరోపనలకు సమాదానాలేంటో తేల్చు కుందా మని, వారు నిర్ణహించిన తేది రోజే నేను రావడానికి సిద్దమని ఆమె ఘాటుగా సవాల్ విసిరారు. మున్సిపాలిటి పరిధిలో అధికార పార్టీ కౌన్సిలర్లే కాంట్రాక్టర్లుగా చలామణి అవుతూ వారు, వారి కుటుంబ సభ్యులే పనులు చేసుకుంటు న్నారని, బిల్లులు కూడ వారే తీసుకుంటున్నారని, ఇక అవినీతి జరిగిందని చెప్పడం ఎంతవరకు సమంజ సమో వారి విజ్ఞతకే వదిలివేస్తున్నామన్నారు. ఇక 17 అంశాలపై ఫిర్యాదు చేశారని విలేకరులు అడిగి న ప్రశ్నకు ఆమె సమాదానం ఇస్తూ 17 అంశాలపై కౌన్సిలర్లు కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారని, ఆ విషయాలపై కలెక్టర్‌కు సమాదానం ఇచ్చే బాధ్యత తనపై ఉందని, వాటిని పరిశీలించిన జిల్లా అధికా రులే చూసుకుంటారని, దానికి తాను ప్రత్యక్షంగా సమాదానం చెప్పాల్సిన అవసరం లేదని ఆమె అన్నారు. మున్సిపాలిటి పరిధిలో భార్యల కన్నా భర్తల పెత్తనమే చలామణి అవుతున్నదని, భర్తల కోసం ఒక సమావేశం, భార్యల కోసం మరో సమా వేశం ఏర్పాటు చేయాల్సివస్తున్నదని ఇలాంటివి ప్రశ్నిస్తే తమపైననే నిందలు మోపి అధికారులకు ఫిర్యాదులు చేస్తున్నారని ఆమె ఆరోపించారు. ఇతర పార్టీలకు చెందిన కౌన్సిలర్ల వార్డులకు నిధులు ఇవ్వొద్దంటూ కొంతమంది కౌన్సి లర్లు రాద్దాంతం చేస్తున్నారని అన్నారు. ఏది ఏమైన అన్ని విష యాలు ప్రజలు ముందే తేల్చుకుందామని, అందు కు కౌన్సిలర్లు ఏ తేది నిర్ణయిస్తారో తేల్చు కోవాలని డిమాండ్ చేశారు.



బసవేశ్వర లిఫ్ట్ ఇరిగేషన్ పనుల ప్రాంతాన్ని పరిశీలిస్తున్న ఆర్‌డిఓ

## లిఫ్ట్ ఇరిగేషన్‌కు రైతులు సహకరించాలి

**-ఆర్‌డిఓ అంబాదాస్ రాజేశ్వర్**

**మనూర్, డిసెంబరు 28, ప్రభాతవార్త:** త్వరలోనే ప్రారంభం కానున్న బసవేశ్వర లిఫ్ట్ ఇరిగేషన్ పనులు ప్రారంభం కానున్నాయని, రైతులు పనులు త్వరిత గతిన పూర్తయ్యేలా తమ వంతు సహకరించాలని నారాయణఖేడ్ ఆర్‌డిఓ అంబాదాస్ రాజేశ్వర్ సూచించారు. బుధవారం మండలంలోని బోరంచ గ్రామంలో పనులు కొనసాగే ప్రాంతాన్ని రైతులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా రైతులకు ఆర్‌డిఓ పలు సూచనలు చేశారు. లిఫ్ట్ ఇరిగేషన్ పనులు పూర్తయితే రైతులకు కాళేశ్వరం నుంచి సాగు నీరు సరఫరా అవుతుందని, ఫలితంగా రైతులు లబ్ధిపొందుతారన్నారు. కార్యక్రమంలో నారాయణఖేడ్ ఆర్ఐ ఈశ్వర్, మనూర్ ఆర్ఐ తాజోద్దిన్, రైతులు పాల్గొన్నారు.

## రైతులు పంట వివరాలు నమోదు చేసుకోవాలి

**-ఏఇఓ సంగమేశ్వర్**

**మనూర్, డిసెంబరు 28, ప్రభాతవార్త:** రైతులు తాము సాగు చేసుకుంటున్న పంటల వివరాలను విధిగా నమోదు చేసుకోవాలని ఏఇఓ సంగమేశ్వర్ సూచించారు. బుధవారం మండలంలోని మాయికోడ్‌లో సంగమేశ్వర్ రైతుల చెంతకు చేరుకుని వారు సాగు చేస్తున్న పంటల వివరాలను నమోదు చేసుకున్నారు. ఈ సందర్భంగా సంగమేశ్వర్ మాట్లాడుతూ యాసంగిలో సాగు చేసిన పంటలను రైతులు నమోదు చేసుకుంటే పంట పండాక విక్రయంచుకునేందుకు ఇబ్బందులు ఉండవని, పంటలు పాడయితే ప్రభుత్వం పరిహారం అందిస్తే సునాయాసంగా నష్ట పరిహారంను అందుకోవచ్చని సూచించారు. రైతులు వ్యవసాయ అధికారుల సూచనల మేరకు యాజమాన్య పద్ధతులుర పాటిస్తూ పంటలను సాగు చేసుకుంటే అధిక దిగుబడులు సాధించుకునే అవకాశం ఉంటుందన్నారు.

**నాగల్‌గిద్దలో..**



రైతులకు సూచనలు చేస్తున్న ఏడిఏ కరుణాకర్‌రెడ్డి

**నాగల్‌గిద్ద, డిసెంబరు 28, ప్రభాతవార్త:** యాసంగిలో రైతులు సాగు చేసే పంటల వివరాలను విధిగా ఏఇఓల వద్ద నమోదు చేసుకోవాలని వ్యవసాయ ఏడిఏ కరుణాకర్‌రెడ్డి సూచించారు. బుధవారం మండలంలోని శాపూర్ గ్రామంలో రైతులతో ప్రత్యేకంగా సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా ఏడిఏ కరుణాకర్‌రెడ్డి మాట్లాడుతూ రైతులు తాము సాగు చేసుకుంటున్న పంటలను అధికారుల వద్ద నమోదు చేసుకుంటే ప్రభుత్వం అందించే సదుపాయాలను సునాయాసంగా అందుకునే అవకాశం ఉంటుందన్నారు. సాగు చేసిన పంటల ధన్యాలను విక్రయించుకునేందుకు ఇబ్బందులు ఉండవన్నారు. ఏదైనా విపత్తు (అతి వృష్టి, అనావృష్టి)తో పంటలు నష్టపోతే ప్రభుత్వం అందించే పరిహారాన్ని సునాయాసంగా అందుకోవచ్చని వివరించారు. రైతులు వ్యవసాయ అధికారుల సూచనలు పాటిస్తూ, యాజమాన్య పద్ధతులు పాటిస్తూ పంటలను సాగు చేసుకుంటే అధిక దిగుబడులు పొందే అవకాశాలు ఉంటాయన్నారు. ప్రతి రైతు ఏఇఓల వద్ద తాము సాగు చేసుకుంటున్న పంటల వివరాలను విధిగా నమోదు చేసుకోవాలని ఏడిఏ కరుణాకర్‌రెడ్డి రైతులకు సూచించారు. గ్రామంలో రైతులు పండిస్తున్న చెరుకు పంటను పరిశీలించారు. కార్యక్రమంలో ఏఇఓ నాగేశ్, సర్పంచ్ రవికుమార్, పంచాయితీ కార్యదర్శి బల్వంత్‌రెడ్డి, రైతులు పాల్గొన్నారు.

## ప్రయాణికుల వినతులను పరిశీలిస్తాం

**-జహీరాబాద్ ఆర్టీసి డిపో మేనేజర్**

**జహీరాబాద్, డిసెంబరు 28, ప్రభాతవార్త:** ప్రయాణీకుల వినతులను పరిశీలించి తగు సౌకర్యాల ఏర్పాటుకు కృషి చేస్తామని జహీరాబాద్ ఆర్టీసి డిపో మేనేజర్ పి రజిని క్రిష్ణ పేర్కొన్నారు. బుధవారం మధ్యాహ్నం 12గంటల నుంచి 1గంటల వరకు డయల్ యువర్ డిపో మేనేజర్ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు డిపో మేనేజర్ తెలిపారు. కోహీర్ నుంచి కోహీర్ చౌరస్తా వరకు బస్సు సౌకర్యం కల్పించాలని కోహీర్‌లోని పాఠశాలల్లో విధులు నిర్వహిస్తున్న 4గురు ఉపాధ్యాయులు సూచించినట్లు మేనేజర్ తెలిపారు. అల్లాదుర్గం నుంచి న్యాల్‌కల్ మండలంలోని గంగ్వార్ వరకు ఉదయం సాయంత్రం బస్సు ట్రిప్పులు నడపాలని, బస్సు సౌకర్యం లేక అటుగా వెళ్లే ప్రయాణీకులు ప్రయివేటు వాహనాలు ఆశ్రయించాల్సి వస్తోందని, ప్రమాద కరమని తెలసినా ప్రయాణించకతప్పడం లేదని శివరామకృష్ణ, రాజులు సూచించారన్నారు. ఉదయం 6.30 గంటలకు జహీరాబాద్ నుంచి నారాయణఖేడ్‌కు బస్సు సౌకర్యం కల్పించాలని మాణిక్యం సూచించారన్నారు. ప్రయాణీకులు చేసిన వినతులను పరిశీలించి తగు చర్యలు తీసుకుంటామని డిపో మేనేజర్ పి రజని క్రిష్ణ వివరించారు.

## 146 మంది రైతులకు పట్టాపాసుపుస్తకాలు

**ఆర్థిక మంత్రి తీన్నీరు హరీష్‌రావు**

**ఝరాసంగం, డిసెంబరు 28, ప్రభాతవార్త:** ధరణి పోర్ట ల్‌తో నెలకొన్న సమస్యలను పరిష్కరించి 146 మంది రైతులకు పట్టాపాసుపుస్తకాలు పంపిణి చేశారు. బిడెకన్నె గ్రామంలో పర్యటించిన మంత్రి తన్నీరు హరీష్ రావు రైతులకు పట్టాపాసు పుస్తకాలు పంపిణి చేసిన సందర్భంగా ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ గ్రామ రైతులు విన్నవించుకున్న సమస్యలను పరిష్కరించాలని జిల్లా కలెక్టర్‌కు ఆదేశాలు జారీ చేస్తే అంకుఠిత దీక్షతో కలెక్టర్ గ్రామంలో మీ-సేవ కేంద్రాన్ని ఏర్పాటు చేసి రైతుల సమస్యలు పరిష్కరించాలని కలెక్టర్ పనితీరును కొనియాడారు. ధరణితో గ్రామంలో రైతులు సమస్యలు ఎదుర్కొంటే వాటిని సైతం పరిష్కరిస్తామని, రైతులు ఆధైర్యపడాల్సిన అవసరం లేదని హామి చేశారు. గత ప్రభుత్వాల హయాంలో రైతులు కార్యాలయాల చుట్టూ తిరిగాడినా సమస్యలు పరిష్కారం అయ్యే పరిస్థితి ఉండేది కాదని, తెలంగాణ ప్రభుత్వంలో రైతులు గడపదాటకున్నా, పైరవీలు చేయకున్నా, లంచాలు ఇచ్చుకోకుండా సమస్యలు పరిష్కారం చేసుకునే సౌకర్యాలు కల్పించిందన్నారు. జనవరి 18వ తారీఖు నుంచి రూపాయి ఖర్చు లేకుండా ప్రతి ఒక్కరు కంటి పరీక్షలు చేసుకునే అవకాశం కల్పించినట్లు మంత్రి ప్రకటించారు. బిడెకన్నె గ్రామానికి నెల రోజుల్లో పల్లె దవఖానాను మంజూరు చేస్తామని, డాక్టర్‌తో ప్రజలు మీ పల్లెలోనే పరీక్షలు చేయించుకోవచ్చన్నారు. వచ్చే 2 సంవత్సరాల్లో జహీరాబాద్ ప్రాంత రైతులకు సంగమేశ్వర ప్రాజెక్టు ద్వార కాళేశ్వరం నీటిని పంట పొలాలను తడుపుతామన్నారు. భారత దేశంలోనే ఏ రాష్ట్రంలో అమలు కాని సంక్షేమ పథకాలు తెలంగాణ రాష్ట్రంలో అమలు చేస్తున్న ఘనత ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావుకే దక్కుతుందన్నారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎ శరత్, ఎంపి బిబి పాటిల్, ఎమ్మెల్యే కొనింటి మాణిక్‌రావు, డిసిఎంఎస్ చైర్మన్ మల్కాపురం శివకుమార్, అదనపు కలెక్టర్ పాల్గొన్నారు.

**కళ్యాణ్ జ్యువెలర్స్‌లో ఆఫర్లు**

కళ్యాణ్ జ్యువెలర్స్ లోవరంగల్‌లో ఏర్పాటు చేసిన నూతన షోరూను పూర్తి స్థాయిలో అందుబాటులోకి తెచ్చినట్లు ప్రకటించింది. ఈ పూర్తి సరి కొత్త షోరూమ్ అత్యంత విలాసవంతమైన పునరుద్ధరించబడిన షాపింగ్ అనుభవాలను వైవిధ్యమైన ట్రెండీ ఆభరణాల డిజైన్‌లను ప్రదర్శించడం ద్వారా అందిస్తుందని పేర్కొంది. ఈ పునరావిష్కరించిన షోరూమ్ వినియోగదారుల విస్తృతశ్రేణి ఆభరణాల అవసరాలను తీర్చుతుందని కళ్యాణ్‌జ్యువెలర్స్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ రమేష్‌కళ్యాణ రామన్ పేర్కొన్నారు.



సమావేశంలో సూచనలు చేస్తున్న ఎంపిడిఓ సుమతి

### సమన్వయంతో పనిచేద్దాం..

## అభివృద్ధిని సాధించుకుందాం

**-అధికారులు, ప్రజాప్రతినిధులకు ఎంపిడిఓ సూచన**

**న్యాల్‌కల్, డిసెంబరు28, ప్రభాతవార్త:** ప్రభుత్వం అందిస్తున్న సహకారంతో ప్రజా ప్రతినిధులు, అధికారులు ప్రజలతో కలిసి సమన్వయంతో పనులు చేసుకుంటూ మండలాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసుకోవాల్సిన అవసరం ఉందని ఎంపిడిఓ సుమతి వివరించారు. బుధవారం ఎంపిపి అధ్యక్షురాలు అంజమ్మ అధ్యక్షతన మండల సాధారణ సర్వసభ్య సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా శాఖల అధికారులు తమ శాఖల పనితీరును చదివివినిపించారు. మిషన్ భగీరథ నీరు సక్రమంగా సరఫరా కాక ప్రజలు తాగునీటి కోసం ఇబ్బందులు పడాల్సి వస్తోందని కల్బేమల్ సర్పంచ్ మహిపాల్ సభ దృష్టికి తెచ్చారు. విద్యుత్ తీగాలు వేలాడుతున్నాయని, ప్రమాదం పొంచి ఉందని, విద్యుత్ స్థంభాలకు సపోర్టు వైర్లు లేక స్థంబాలు పడిపోయే ప్రమాదం దాపురించి ఉందని గణేష్‌పూర్ సర్పంచ్ బి లక్ష్మి ఆందోళన వ్యక్తం చేశారు. గ్రామాల్లోని యువత యూనిట్‌గా ఏర్పడి ఫుడ్ ప్రాసెసింగ్ పనులు చేసుకుంటే 30 శాతం సబ్సిడీతో రుణాలను అందుకోవచ్చని ఇందిరా క్రాంతి పథకం ఏపియం కుమార్ వివరించారు. కార్యక్రమంలో ఎంపిపి అధ్య క్షురాలు అంజమ్మ, ఎంపిపి ఉపాధ్యక్షులు మహ్మద్ గౌసోద్దిన్, ఎంపిడిఓ సుమతి, డిప్యూటీ తహసీల్దారన విజయలక్ష్మి, ఎంపిఓ సురేష్, ఎంఇఓమారుతి, విద్యుత్ ఏఇ అశ్విని, ఆయా శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## అత్యంత వైభవంగా అయ్యప్ప స్వామి మహా పడిపూజ

**-మల్లారెడ్డి గురుస్వామిని అభినందించిన కొత్వాల్ దయానంద్**



పూడూరు దేవాలయంలో పూజలు నిర్వహిస్తున్న మల్లారెడ్డి గురుస్వామి

**శివ్వంపేట, డిసెంబర్28 ప్రభాతవార్త:**

అత్యంత భక్తిశ్రద్ధలతో పాటు అయ్యప్ప స్వామి నామ స్మరణతో పూడూరు గ్రామంలోని శ్రీ హరిహర నందన అయ్యప్ప స్వామి దేవాలయం మూడవ వార్షికోత్సవం సందర్భంగా 27వ మహా పడిపూజ కార్యక్రమం వైభవోపేతంగా జరిగింది. గణపతి పూజతో ప్రారంభమైన పడిపూజ కార్యక్రమంలో భాగంగా సుబ్రహమణ్య స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించి హరి హర పుత్రుడు శ్రీ అయ్యప్ప స్వామి వివిధ రకాల పుష్పాలతో పుష్పాభిషేకం, అదేవిధంగా పంచామృతాలతో అభిషేకాలు నిర్వహించడం జరిగింది. పద్దెనిమిది మెట్ల పదునెట్టాంబడిని సుందరంగా అలంకరించి స్వామియే శరణం అయ్యప్ప అంటూ పడిని వెలిగించి దేవాలయం ధర్మకర్త డాక్టర్ రొండ మల్లారెడ్డి గురుస్వామి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ పడిపూజ కార్యక్రమం ప్రతి ఏటా మల్లారెడ్డి గురుస్వామి కన్నుల పండుగలా నిర్వహిస్తారు. వివిధ ప్రాంతాల నుండి అయ్యప్ప స్వాములు పెద్దఎత్తున హాజరై అయ్యప్ప స్వామి నామ స్మరణలు ఆలపించి తీర్థప్రసాదాలు స్వీకరించారు. అయ్యప్ప స్వామి కీర్తనలు భక్తులన ఎంతగానో ఆకట్టుకున్నాయి. అనంతరం హాజరైన స్వాములందరికీ మల్లారెడ్డి గురుస్వామి దగ్గరుండి భిక్ష, అల్పాహారం ఏర్పాటు చేశారు. మల్లారెడ్డి ఆహ్వానం మేరకు ముఖ్య అతిథిగా దక్షిణ భారత దేశ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ వర్కింగ్ ప్రెసిడెంట్ కొత్వాల్ దయానంద్ గురుస్వామి హాజరయ్యారు. ఈ సందర్భంగా దయానంద్ గురుస్వామి మాట్లాడుతూ పద్దెనిమిది మెట్ల మహా పడిపూజను దిగ్విజయంగా పూర్తి చేసిన రొండ మల్లారెడ్డి గురుస్వామిని ప్రత్యేకంగా అభినందించారు. యావత్తు మానవాళికి చిరస్థాయిగా నిలిచిపోయే ఈ దేవాలయాన్ని నిర్మించిన రొండ మల్లారెడ్డిని ఆయన ప్రత్యేకంగా అభినందించారు. ఈ మహత్కార్యంలో పవన్ గురుస్వామి, సంతోష్‌రెడ్డి గురుస్వామి, శ్రీకాంత్ స్వామి, తరుణ్ స్వామి, వినోద్ స్వామి, పృథ్వీ స్వామి తదితరులు పాల్గొన్నారు.

## సైబర్‌నేరగాళ్ళ బారిన పడకుండా ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**జిల్లా ఏస్పీ ఎం.రమణ కుమార్**

**సంగారెడ్డి బ్యూరో డిసెంబరు 28,ప్రభాతవార్త:**

సైబర్‌నేరగాళ్ళ మాయమాటల్లో పడకుండా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సంగారెడ్డిజిల్లా ఏస్పీ ఎం.రమణ కుమార్ సూచించారు.ఓటిపిలు, ఎస్ఎమ్ఎస్‌లు, ఫ్రాడ్‌కాల్స్,లాటరీలు తదితర పేర్లతో సైబర్ నురగాళ్ళు ప్రజలను మోసం చేయడానికి సిద్దంగా ఉంటారని, వారి మోసాల బారిన పడకుండా ఉండాలంటే ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అన్నారు. కొత్త వ్యక్తులకు, వ్యక్తిగత వివరాలు ఇవ్వవద్దని, ఫోన్లలో ఆడిగినా చెప్పవద్దని సూచించారు. బుదవారం సంగారెడ్డిలోని పోలీసు కళ్యాల మండపంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో గత మూడు సంవత్సరాలకు సంబందించిన అన్యూల్ క్రైమ్ ప్రెస్‌మీట్‌ను నిర్వహించారు. గత మూడ సంవత్సరాలలో వివిద రకాలకు సంబందించి నమోదైన కెసుల వివరాలు, వాటి పరిష్కారంకు తీసుకున్న చర్యల గురించి వివరించారు. జిల్లాలోని వివిద పోలీస్‌స్టేషన్లలో నమోదైన హత్యలు, ఆస్తీకొరకు హత్యలు,కిడ్నాప్‌లు, దోపిడిలు, దోంగతనాలు,జీవిదఖైదు కెసులు, రోడ్డుప్రమాదాలు,వాహన తనిఖీలు, డ్రంక్ అండ్ డ్రైవ్ కెసులు,చీటింగ్ కెసులు, మహిళలపై జరిగిన నేరాలు, ఆదృశ్యం అయిన కెసులు, పేకాట,మట్కా కెసులు, ఆహారకల్తీ కెసులు, రేషన్ బియ్యం కెసులు, ఇసుక ఆక్రమ రవాణ కెసులు,సైబర్ క్రైమ్ కేసులు, లోక్‌ఆదాలత్ కేసులు,సిసి కెమెరాల ఏర్పాటు తదితర విషయాల గురించి గణాంకాలతో సహ వివరించారు. ఈసందర్బంగా ఎస్పీ రమణ కుమార్ మాట్లాడుతూ ప్రజలు అప్రమత్తంగా ఉంటే, సైబర్‌నేరాలను ఆరికట్టవచ్చునని అన్నారు. ప్రజలకు వీటిపై అవగాహన కల్పించేందుకు ఎప్పటికప్పుడు వివిద రకాలుగా కార్యాక్రమాలు చేపడుతున్నామని అన్నారు. అయినప్పటికి కొన్నిసార్లు విధ్యావంతులు కూడ సైబర్‌నేరాగాళ్ళ బారీన పడుతూ, డబ్బులు నష్టపోతున్నారని అన్నారు. నాకు కూడ లాటరి తదిలిందంటూ ఫోన్ వచ్చిందని గుర్తిచేశారు. సైబర్‌నేరాగాళ్ళు దేశంలో నుండే, మోసాలు చేయవచ్చునని లేదా ఇతర దేశాలలో ఉండి కూడ మొసం చేయవచ్చునని,అందుకే వారీ బారిన పడకుండా జాగ్రత్తలు ఆవసరమని అన్నారు. 2022 సంవత్సరంలో, గత రెండు సంవత్సరాల కంటే ఏక్కువగా సైబర్‌క్రైమ్ కెసులు నమోదు అయ్యాయని ఎస్పీ రమణకుమార్ తెలిపారు.2022 సంవత్సరంలో 217 సైబర్‌క్రైమ్ కేసులు నమోదు అయ్యాయని ఏస్పీ అన్నారు.



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న ఎస్పీ రమణ కుమార్



బస్టాండ్ పనులను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే రఘునందన్‌రావు

### 30 నుండి దుబ్బాక నుండి తిరుపతి, హన్మకొండ రూట్లో

## బస్సులు ప్రారంభం : ఎమ్మెల్యే

**దుబ్బాక, డిసెంబర్ 28, ప్రభాతవార్త:** దుబ్బాక పరిసర ప్రాంతాలకు సాధ్యమైనంతంగా ఎక్కువ రూట్లో బస్సులు నడపాలని అసెంబ్లీలో ప్రస్తావించా, అన్ని రూట్లలో బస్సులు నడిచే విధంగా ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకువస్తానని దుబ్బాక ఎమ్మెల్యే రఘునంధన్ రావు అన్నారు. బుధవారం దుబ్బాక పట్టణంలో నూతన హంగులతో నిర్మించిన దుబ్బాక బస్టాండ్ ఈ నెల 30 న ప్రారంభం కావడంతో అభివృద్ధి పనులను సంబందిత అధికారులతో కలసి సరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దుబ్బాక ఉప ఎన్నికల్లో చర్చనీయాంశంగా నిలిచిన దుబ్బాక బస్టాండ్ నూతన హంగులతో ప్రారంభోత్సవానికి ఈ నెల 30న సిద్ధంగా ఉందన్నారు. వేగవంతంగా సనులు పూర్తవడం పట్ల సంతోషంగా ఉందన్నారు. బస్టాండ్ పుణనిర్మాణంతో ప్రయాణికులకు మెరుగైన సౌకర్యాలు ఉంటాయన్నారు. దుబ్బాకకు నేను వచ్చిన తరువాతే నూతన కళ వచ్చిందన్నారు. విజన్‌కు అనుగుణంగా బస్టాండ్ నిర్మాణం వచ్చినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు అంబాటి బాలేష్ గౌడ్, మట్ట మల్లా రెడ్డి, రవి, సంజీవ్, ప్రవీణ్ కుమార్, అధికారులు వెంకటేషం, తదిత అధికారులు, నాయకులు ఉన్నారు.

## జాతీయస్థాయి టెన్నిస్ వాలీబాల్ పోటీల్లో విద్యార్థుల సత్తా



విద్యార్థులను సన్మానిస్తున్న వార్డు కౌన్సిలర్లు

**దుబ్బాక, డిసెంబర్ 28, ప్రభాత వార్త:** దుబ్బాక పట్టణంలోని ధర్మాజీపేటలో ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థినిలు ఒరిస్సాలోని పారాదీప్‌లో ఈ నలె 25 నుండి 27 వరకు జరిగిన జాతీయస్థాయి టెన్నిస్ వాలీబాల్ పోటీలలో పాల్గొని జాతీయస్థాయిలో రాణించి సీనియర్ విభాగంలో దుద్దెడ అక్షయ, జూనియర్ విభాగంలో కర్నాల అక్షయ జాతీయ స్థాయిలో ద్వితీయ స్థానం సాధించారు. ఈ సందర్భంగా పాఠశాలకు, గ్రామానికి, జిల్లాకు పేరు తెచ్చిన విద్యార్థినిలను, పాఠశాల పీఈటీ నరేష్‌లను వార్డు కౌన్సిలర్లు బత్తుల స్వామి, దుబ్బాక బాలకిషన్ గౌడ్, దివిటి కనకయ్య, పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఏ. నాగభూషణంలు కలసి సన్మానించారు. అదేవిధంగా కౌన్సిలర్లు బత్తుల స్వామి, కనకయ్యలు విద్యార్థినిలకు ఆర్థిక ప్రోత్సాహం అందించారు.

## గ్రామ ప్రజలకు సేవ చేయడంలోనే నిజమైన తృప్తి



వాటర్ క్యాన్లను అందిస్తున్న సల్కం మల్లేషం

**దుబ్బాక, డిసెంబర్ 28, ప్రభాత వార్త:** గ్రామ ప్రజలకు సేవ చేయడంలోనే నిజమైన తృప్తి ఉందని సల్కం మల్లేశం యాదవ్ అన్నారు. బుధవారం దుబ్బాక మండలంలోని పోతారం గ్రామంలో సుమారుగా 400మందికి పైగ పేదలకు మంచి నీటి వాటర్ క్యాన్లను ఉచితంగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోవు వేసవి కాలాన్ని దృష్టిలో పెట్టుకుని గ్రామంలో వాటర్ క్యాన్లను పంపిణీ చేయడం జరిగిందన్నారు. ఎవరికి ఆపద వచ్చిన తన వంతుగా సహాయ సహకారాలు అందిస్తానన్నారు. ఇది వరకు చాలా మందికి సహాయం అందించడం జరిగిందన్నారు. ప్రార్థించే పెదవుల కన్నా సహాయం చేసే వారే గొప్ప వారన్నారు. పేదవారికి సమాయం చేయడానిక ఎప్పటికి ముందుంటానన్నారు.

## రైతు సంక్షేమమే ధ్యేయంగా ముందుకు సాగుతున్న సిఎం కెసిఆర్

**జిల్లా పరిషత్ చైర్మన్ వేలేటీ రోజాశర్మ**



సిఎం కెసిఆర్, మంత్రి హరీష్‌రావు ఫ్లెక్సీలకు పాలాభిషేకం చేస్తున్న దృశ్యం

**చిన్నకోడూరు, డిసెంబర్ 28, ప్రభాతవార్త :**

సిఎం కెసిఆర్ రైతు సంక్షేమమే ధ్యేయంగా ముందుకు సాగుతున్నారని సిద్దిపేట జిల్లా పరిషత్ చైర్మన్ వేలేటీ రోజాశర్మ అన్నారు. చిన్నకోడూరు మండల కేంద్రంలో పెట్టుబడి సహాయం రైతులకు అందించినందుకు గాను సిఎం కెసిఆర్, మంత్రి హరీష్‌రావు చిత్ర పటాలకు అమె ఎంపిపి కూర మాణిక్యరెడ్డితో కలిసి పాలాభిషేకం బుధవారం పాలాభిషేకం చేశారు. అనంతరం అమె మాట్లాడుతూ రైతుల పంట పెట్టుబడి కోసం ప్రభుత్వం రెండు విడతలుగా అర్థిక సహాయం అందిస్తుందన్నారు. జిల్లా వ్యాప్తంగా 306 కోట్ల రూపాయాలు మూడు లక్షల మంది రైతులకు ఒక్క ఎకరం ఉన్న వారికి వారి ఖాతాల్లో జమచేయడం జరిగిందన్నారు. దశల వారీగా ప్రతి రైతు ఖాతాలో రైతుబంధు డబ్బు జమ చేయడం జరుగుతుందన్నారు. ప్రభుత్వ పథకాలు ఇతరులకు అదర్శంగా నిలుస్తున్నాయన్నారు. రైతులకు యాసంగికి సరిపడా ఎరువులు, విత్తనాలు అందుబాటులో ఉన్నట్లు తెలిపారు. దేశానికి అన్నం పెట్టే అన్నపూర్ణ రాష్ట్రంగా తెలంగాణ రాష్ట్రం మారిందన్నారు. ప్రభుత్వ పథకాలు రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, పార్టీ శ్రేణులు కాముని శ్రీనివాస్, వెంకటేశం, పాపయ్య, కనకరాజు, ఉమేష్‌చంద్ర, ఇట్టబోయిన శ్రీనివాస్, కొండం వనితరవీందర్‌రెడ్డి, ఎల్లయ్య, జయవర్ధన్‌రెడ్డి, స్వరూప ఎల్లగౌడ్, చంద్రకళ రవిగౌడ్ అనిత బాలయ్య, దుర్గారెడ్డి, జమున ఎల్లయ్య, లింగం, పోచయ్య, దేవయ్య, వెంకటరెడ్డి, నరసింహ్మారెడ్డి, రేగుల శివమ్మ, పుచ్చకాయల మహేందర్‌రెడ్డి, బబ్బురు కనకయ్య, గుడిసె లక్ష్మయ్య, గుండెలు వేణు, పన్యాల లింగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## వినోద్‌కుమార్‌ను సత్కరించిన పిఎసిఎస్ చైర్మన్

**కోహెడ, డిసెంబర్ 28, ప్రభాతవార్త :** హుస్నాబాద్ పట్టణంలో బుధవారం ఎమ్మెల్యే ఒడితల సతీష్‌కుమార్ అధ్యక్షతన నిర్వహించిన నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ విస్తృత సమావేశానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు, మాజీ ఎంపి బోయినపల్లి వినోద్‌కుమార్‌కు కోహెడ పిఎసిఎస్ చైర్మన్, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు పెర్యాల దేవేందర్‌రావు ఘన స్వాగతం పలికి శాలువాతో సత్కరించారు. కార్యక్రమంలో కోహెడ మండల ప్రజాప్రతినిధులు, నాయకులు తదితరులు ఉన్నారు.



విద్యార్థులు స్వయం పాలన దినోత్సవాన్ని జరుపుకుంటున్న దృశ్యం

## ఘనంగా స్వయంపాలన దినోత్సవం

**పాపన్నపేట, డిసెంబరు 28, ప్రభాతవార్త:** మండలంలోని లింగాయపల్లి-చీకోడ్ గ్రామాల విద్యార్థులు బుధవారం స్వయం పాలన దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారి తమ తోటి విద్యార్థులకు పాఠాలు బోధించారు. విద్యా శాఖ మంత్రిగా ఎన్ దీపిక, కలెక్టర్‌గా పి పరిమళ జ్యోతి, డిఇఓగా యం దివాకర్, డిప్యూటీ డిఇఓగా శ్రావణి, ప్రధానోపాధ్యాయులుగా యన్ భార్గవి, ఉపాధ్యాయులుగా విద్యార్థులు ఒక రోజు విధులు నిర్వహించారు. ప్రతిభ చాటిన విద్యార్థులను పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు అభినందించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు సుశీల రాథోడ్, ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## క్రీడల పట్ల యువత ఆసక్తి చూపించాలి

**-క్రికెట్ టోర్నిని ప్రారంభించిన జడ్పీటిసి స్వప్న భాస్కర్**



క్రికెట్‌టోర్నిని ప్రారంభిస్తున్న జడ్పీటిసి స్వప్న భాస్కర్

**న్యాల్‌కల్, డిసెంబరు 28, ప్రభాతవార్త:** గ్రామాలోని యువత క్రీడల పట్ల ఆసక్తి చూపాల్సిన అవసరం ఉందని, క్రీడా పోటీల్లో పాల్గొంటే క్రీడా నైపుణ్యం చాటుకునే అవకాశం ఉంటుందని జడ్పీటిసి సభ్యులు బోడ స్వప్న భాస్కర్, మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మున్నూర్ రవీందర్ సూచించారు. బుధవారం మండల కేంద్రమైన న్యాల్‌కల్‌లోని హాజరత్ పీర్‌గైబ్ సాహెబ్ దర్గా పరిసరాల్లో మండల స్థాయి క్రికెట్ టౌర్నమెంట్‌ను జడ్పీటిసి క్రీడాకారుల హర్షద్వానాల మధ్య ప్రారంభించారు. క్రీడా పోటీలు సోదర భావంతో ఆడుకోవాలని సూచించారు. టోర్ని స్పాన్సర్‌లుగా సహకారం అందిస్తున్న గుంజోటి ఎంపిటిసి సభ్యులు దేశెట్టి పాటిల్, మైనార్టీ నాయకులు మహ్మద్ షకీలను ఆయన ప్రత్యేకంగా అభినందించారు. కార్యక్రమంలో హద్నూర్ ఎస్ఐ వినయ్‌కుమార్, న్యాల్‌కల్ సర్పంచ్ శివశంకరయ్యస్వామి, నాయకులు ఖాదర్, రాజేందర్‌రెడ్డి, రాజు, మక్సూద్, సంగమేశ్, సంజీవ్, ప్రవీణ్, వసీం, శివరాజ్, ఖలీల్, టోర్నమెంట్ నిర్వాహకులు ముస్తాఫా, ముస్తాక్, అజార్, నవీన్, ఇర్ఫాన్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కాంగ్రెస్ 138వ ఆవిర్భావ దినోత్సవం



కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని జరుపుకుంటున్న దృశ్యం

**జహీరాబాద్, డిసెంబరు 28, ప్రభాతవార్త:** జాతీయ కాంగ్రెస్ పార్టీ 138వ ఆవిర్భావ దినోత్సవాన్ని బుధవారం కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘనంగా జరుపుకున్నారు. పట్టణంలోని సుభాష్‌గంజ్‌లోని పార్టీ కార్యాలయంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు కండెం నర్సింలు పార్టీ జండాను ఆవిష్కరించి కార్యక్రమంను ప్రారంభించారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షులు పి నర్సింహారెడ్డి, ఎస్‌సి సెల్ రాష్ట్ర కన్వీనర్ రాచప్ప, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు హర్షద్ అలీ, యువజన కాంగ్రెస్ అధ్యక్షులు నరేష్‌గౌడ్, నాయకులు తహేరా బేగం, నాగిశెట్టి, మల్లారెడ్డి, మైనోద్దిన్, మహ్మద్ జమీలోద్దిన్, అక్బర్ హుస్సేన్, సుభాష్‌రెడ్డి, ఇమాం పటేల్, నసూరుల్లాఖాన్, నయిమ్ ఆహ్మద్, చిన్న, మమ్మద్ అక్తర్, వజహత్, రాజు నాయక్, జహీర్ బబ్లూ, నారాయణరెడ్డి, భీమాశంకర్, కేశవరెడ్డి, సంతోష్‌రెడ్డి, సంజీవ్, నగేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఆపన్నహస్తం అందజేత



ఆర్థిక సహాయం అందిస్తున్న రాజశేఖర్ దృశ్యం

**పాపన్నపేట, డిసెంబరు 28, ప్రభాతవార్త:** భారతీయ జనతా పార్టీ జిల్లా నాయకులు, హైకోర్టు న్యాయవాది తాళ్లపల్లి రాజశేఖర్ ఆపదలో ఉన్న వారికి, ఆలయాల అభివృద్ధికి చేయుత అందిస్తూ ప్రజల మన్ననలు అందుకుంటు న్నారు. మండలంలోని కుర్తివాడలో బీరప్ప ఆలయానికి, సీతానగర్, నార్సిం గిలోహనుమాన్ ఆలయాలకు విరాళాలు అందచేశారు. బాచారంలో ప్రమాదా వశాస్తు ఇల్లు కాలిపోయిన నాగరాజు గౌడ్‌కు, రామతీర్థంలో మరణించిన దుర్గ య్య కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థిక సహాయం అందచేశారు. కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు సంతోష్ చారి, నాయకులు నగేష్, నరేష్, గౌస్, భాగేష్, అరుణ్, పెంటయ్య, చంద్రయ్య, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## సంగారెడ్డిలో కలకలం రేపిన వ్యక్తిపై హత్యాయత్నం

**సంగారెడ్డి బ్యూరో డిసెంబరు 28,ప్రభాతవార్త:**

వ్యక్తిపై బుధవారం హత్యాయత్నం సంఘటన స్థానికంగా సంగారెడ్డిలో కలకలం కలిగించింది. ప్రభుత్వ ఆసుపత్రిలో సానిటేషన్ సూప ర్‌వైజర్ జలీల్‌పై శానిటేషన్ వర్కర్‌గా పనిచేస్తున్న హస్టల్ గడ్డకు చెందిన ప్రవీణ్ అనే కార్మీకుడు హత్యయత్నంకు పాల్పడ్డాడని పట్టణ పోలీసులు తెలిపారు. పట్టణ పోలీసుల కథనం ప్రకారం సంగారెడ్డిలోని ప్రభుత్వ ఆసుపత్రిలో, జలీల్‌అనే వ్యక్తి శానిటేషన్ సూపర్‌వైజర్‌గా పనిచేస్తూన్నా డని, అతని వద్ద శానిటేషన్ వర్కర్‌గాపనిచేస్తూన్న ప్రవీన్ సక్రమంగా పనిచేయకపోవడంతో అతనిని పనినుండి, జలీల్ తొలిగించాడని అన్నారు. తొలిగించినందుకు కోపం పెంచుకున్న అతను, బుదవారం జలీల్‌వద్ద వచ్చి ఇకనుండి సక్రమంగా పనిచేస్తానని మాట్లాడుతూ, సర్జికల్‌కత్తితో జలీల్‌పై దాడికి పాల్పడ్డాడని పట్టణ సిఐ తెలిపారు. వెంటనే అతన్ని చికిత్స అందించారని, అతనికి ప్రాణాపాయం తప్పిందని అన్నారు. హత్యయత్నానికి పాల్పడిన వ్యక్తి ప్రవీన్ పరారీలో ఉన్నాడని అన్నారు.కెసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తూన్నామని, పరారీలో ఉన్న ప్రవీన్ పట్టుకొని శాఖపరమైన చర్యలు తీసుకుంటామని అన్నారు.